ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న ప్రజా రిపబ్లిక్ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -329 | పేజీలు - 8 వెల - 03/- | సోమవారం16 మార్చి 2026

# డ్రగ్స్ ఎఫెక్ట్
## ఎంపీ పుట్టా మహేశ్ కు టీడీపీ షోకాజ్ నోటీసు

- డ్రగ్స్ వ్యవహారంలో చిక్కుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్
- పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని టీడీపీ హైకమాండ్ ఆదేశం
- 5 రోజుల్లోగా వివరణ ఇవ్వాలంటూ నోటీసు
- పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించారని నోటీసులో వెల్లడి
- ఎంపీ ఇచ్చే వివరణ తర్వాత తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టీకరణ





### చంద్రబాబు సీరియస్...
నోటీసులు ఇవ్వాలని పల్లాకు ఆదేశం!

**హైదరాబాద్‌మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
మొయినాబాద్ ఫామ్ హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ యాదవ్ పట్టుబడటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్న ఆయన, పార్టీ కార్యకలాపాలకు తక్షణమే దూరంగా ఉండాలని పుట్టా మహేశ్‌ను ఆదేశించారు. మిగతా 2లో.

## ముగ్గురు రిమాండ్

- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు
- టీడీపీ ఎంపీ పుట్ట మహేశ్‌తో పాటు
- ఇతరులకు స్టేషన్ బెయిల్
- కొనసాగుతున్న విచారణ
- తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రకంపనలు



# మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్దాం
: ఇఫ్తార్‌విందులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్‌మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
సోదరభావంతో మనమందరం కలిసిమెలిసి ఉందామనీ, మతసామరస్యాన్ని పెంపొందించుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. రంజాన్ అంటే కేవలం పండుగే కాదనీ, ఆత్మశుద్ధి చేసుకునే సమయమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆదివారం సాయంత్రం ఎల్‌బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. మిగతా 2లో.

## 22 నుంచి యాసంగి రైతు భరోసా

**హైదరాబాద్‌మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న యాసంగి 'రైతు భరోసా'పై రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కింద అందించే పెట్టుబడి సాయాన్ని ఈ నెల 22వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించింది. రైతు భరోసా కింద మూడు విడతల్లో మొత్తం రూ.9వేల కోట్ల నగదు బదిలీ చేయాలని నిర్ణయించింది. ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో


మిగతా 2లో.

# మోగిన ఎన్నికల నగారా

- నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికలు
- తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, అసోం, పుదుచ్చేరి ఎన్నికలకు ఈసీ షెడ్యుల్ విడుదల -పశ్చిమ బెంగాల్‌లో రెండు విడతలు
- మిగిలిన రాష్ట్రాల్లో ఒకే దశలో పోలింగ్
- ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో ఉప ఎన్నిక

**న్యూఢిల్లీ మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
దేశంలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. తమిళనాడు, కేరళం పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) మిగతా 2లో.




## డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం



**మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్‌మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
డ్రగ్స్ పరీక్షలకు తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. మొయినాబాద్ ఫాం మిగతా 2లో.

# నేడు అమరజీవి విగ్రహావిష్కరణ

- అమరావతిలో నేడు అమరజీవి విగ్రహాన్ని ఆవిష్కరించనున్న సీఎం చంద్రబాబు
- అమరావతిలో కొలువుదీరిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం
- విగ్రహం ఏర్పాటుకు 26 టన్నుల కాంస్యం వినియోగం
- రెండో దశలో మ్యూజియం, ఆడిటోరియం నిర్మాణం
- విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులోనూ పాల్గొననున్న ముఖ్యమంత్రి

అమరావతి, **మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు (మార్చి 16) అమరావతి, విజయవాడ నగరాల్లో రెండు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని అమరావతిలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం, పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులో పాల్గొంటారు.వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం 11:15 గంటలకు అమరావతిలోని శాఖమూరు పార్కు వద్ద ఏర్పాటు చేసిన 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరిస్తారు.


మిగతా 2లో.

## యువత బాధ్యతతోనే ఉన్నారు..!

'జెన్-జి' ప్రోమోలో డిప్యూటీ సీఎం పవన్



అమరావతి, **మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
): ప్రస్తుతం దేశంలోని యువత సమాజం పట్ల అత్యంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. హైదరాబాద్‌లో 'జనసేనాని విత్ జెన్–జి'పేరుతో నిర్వహించిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువతతో ముఖాముఖి నిర్వహించారు. యువకులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. దీనికి సంబంధించిన మిగతా 2లో.

## నేటి నుంచి అసెంబ్లీ


2లో.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

- ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు
- పరీక్షలు రాసే విద్యార్థులు 6,40,916 మంది
- రాష్ట్రవ్యాప్తంగా 3,415 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టికెట్ ఉన్నా అనుమతి
- హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం
- 8.45 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి
- తప్పనిసరి పరిస్థితుల్లో 10 గంటల వరకు అనుమతి

**అమరావతి, మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రారంభం కానున్నాయి. ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 1 వరకు జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు మిగతా 2లో.



# నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**మొదటిపేజీ తరువాయి**

పరీక్ష జరుగుతుంది. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది పరీక్షలు రాయనుండగా.. వారిలో రెగ్యులర్ విద్యార్థులు 6,22,074 మంది, ప్రైవేటు విద్యార్థులు 18,842 మంది ఉన్నారు. బాలురు 3,28,652, బాలికలు 3,12,264. రాష్ట్రవ్యాప్తంగా 3,415 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 38,958 మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల్లో పాల్గొంటారు. సమస్యాత్మకంగా గుర్తించిన 210 కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అలాగే 156 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. పరీక్షలు రాసే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవచ్చు. ఉదయం 8.45 గంటల్లోపే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని పాఠశాల విద్యాశాఖ సూచిస్తోంది. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే 10 గంటల వరకు విద్యార్థులను అనుమతిస్తారు. 10 తర్వాత ఎవరినీ పరీక్ష హాలులోకి అనుమతించరు.

**ప్రభుత్వ పరీక్షల విభాగం సూచనలు**

విద్యార్థులు ఒరిజినల్ హాల్ టికెట్‌ను తీసుకెళ్లాలి. ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నదైనా అనుమతిస్తారు.
బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు రెండు తెచ్చుకోవాలి. పెన్సిల్, ఎరేజర్, షార్ప్‌నర్, స్కేలు తీసుకెళ్లాలి.పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్ తీసుకెళ్లడం మంచింది.
మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు, కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు అనుమతించరు.
పుస్తకాలు, కాగితపు ముక్కలు, నోట్ పుస్తకాలు తీసుకెళ్లకూడదు.
విద్యార్థులు ఒత్తిడిని జయించి ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి సూచించారు. పరీక్షలు అనేవి జీవితంలో ఒక భా గం మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. 'నేను రాయగలను. చదవగలను. సాధించగలను' అనే ధీమాతో పరీక్షలు రాయాలని సూచించారు. క్లిష్టంగా ఉండే సబ్జెక్టులకు ఎక్కు వ సమయం కేటాయిస్తూ సమయపాలన పాటించాలన్నారు

# యువత బాధ్యతతోనే ఉన్నారు..!

**మొదటిపేజీ తరువాయి**

వీడియో ప్రోమోను ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇందులో యువత అడిగిన ప్రశ్నలకు పవన్ బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో డబ్బులిస్తేనే ప్రజలు ఓట్లు వేస్తారని నాయకులు నిర్ణయించారో... లేదా డబ్బులిస్తేనే ఓట్లు వేస్తామని ప్రజలు భావిస్తున్నారో.. తెలియడం లేదన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు. మహారాష్ట్ర ఎంతో మంది బలమైన నాయకుల్ని అందించిందని, తాను కూడా ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకుని, కొన్ని కార్యక్రమాలు ప్రారంభించానని వెల్లడించారు. 'జనసేనాని విత్ జెన్-జి' పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమం పూర్తి వీడియో త్వరలోనే విడుదల కానుంది.

# డ్రగ్స్ పరీక్షలకు సిద్ధం

**మొదటిపేజీ తరువాయి**

హౌస్ మాదక ద్రవ్యాల కేసు సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఆయన స్పందించారు. మాదకద్రవ్యాలు మనుషులను రాక్షసులుగా మారుస్తాయన్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు కూడా డ్రగ్స్ వాడటం దురదుష్టకరమన్నారు. "డ్రగ్స్, అక్రమ పదార్థాల వాడకానికి నేను పూర్తిగా వ్యతిరేకం.అలాంటి వారిని రాజకీయాలతో
సంబంధం లేకుండా చట్టప్రకారం కఠినంగా శిక్షించాలి. అయితే నీచమైన రాజకీయాల కోసం బీఆర్ఎస్ పార్టీని ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్న తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు ఈ పరీక్షలు చేయించుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్ సూచనను నేను స్వాగతిస్తున్నాను" అని కేటీఆర్ పేర్కొన్నారు. డ్రగ్స్ కేసులోకి నా పేరును లాగాలని చూస్తే చట్టపరమైన నోటీసులిస్తాననీ ఆయన హెచ్చరించారు.

# నేటి నుంచి అసెంబ్లీ

## ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ -20న రాష్ట్ర బడ్జెట్

**హైదరాబాద్‌మార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శు క్లా ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించనున్నారు. రెండు రోజులపాటు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించనున్నారు. 20న డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. శాసనమండలిలో ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. అనంతరం బడ్జెట్ పద్దులపై చర్చించనున్నారు.
అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అసెంబ్లీ నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో ఆదివారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సమావేశమయ్యారు. మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మండలి కార్యదర్శి వి.నరసింహా చార్యులు, శాసనసభా కార్యదర్శి రేండ్ల తిరుపతి, సీఎస్ రామకృష్ణారావు తోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ సభలు సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహాయ, సహకారాన్ని అందిస్తామన్నారు. సమన్వయం కోసం ప్రతి శాఖ నుంచి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తామని చెప్పారు.

# 22 నుంచి యాసంగి రైతు భరోసా

**మొదటిపేజీ తరువాయి**

చర్చించిన అనంతరం రైతు భరోసా నగదు బదిలీ షెడ్యూల్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఈనెల 22న సీఎం రేవంత్ ప్రారంభిస్తున్నారు. అదే రోజున రైతు భరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తారు.రైతు భరోసా నిధుల బదిలీని ప్రభుత్వం మూడు విడతలుగా చేయనుంది. తొలి విడతగా ఈ నెల 22 నుంచి 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకిరూ.3,590 కోట్ల నగదు బదిలీ చేయనున్నారు. మొదటి రోజు ఒక ఎకరం భూ విస్తీర్ణం ఉన్న రైతుల ఖాతాల్లో ఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేస్తారు. అనంతరం మూడు వారాల తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు జమ చేయనుంది. ఏప్రి ల్ నెలాఖరులోపు మూడో విడతగా మిగిలిన రూ.2,760 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. కాగా, రైతు భరోసా నిధుల విడుదలపై నిర్ణయం తీసుకున్నందుకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రైతుల తరఫున మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వమని మరోసారి రుజువైందని తుమ్మల పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి సురేంద్రమోహన్ పాల్గొన్నారు.

# నేడు అమరజీవి విగ్రహావిష్కరణ

**మొదటిపేజీ తరువాయి**

తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన విషయం తెలిసిందే. ఆయన త్యాగానికి ప్రతీకగా 58 అడుగుల ఎత్తుతో ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దారు. రూ.150 కోట్ల అంచనా వ్యయంతో 6.80 ఎకరాల విస్తీర్ణంలో తలపెట్టిన పొట్టి శ్రీరాములు స్మృతివనం ప్రాజెక్టులో భాగంగా మొదటి దశ పనులు పూర్తయ్యాయి.
పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కేవలం ఆరు నెలల రికార్డు సమయంలో ఈ భారీ విగ్రహ నిర్మాణాన్ని పూర్తి చేసింది. ఈ విగ్రహం తయారీకి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్‌ను వినియోగించారు. ప్రాజెక్టులో భాగంగా రెండో దశలో ఇక్కడ ఒక మ్యూజియం, ఫోటో గ్యాలరీ, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ వంటివి నిర్మించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడకు బయలుదేరి వెళతారు.
సాయంత్రం 5:40 గంటలకు విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ముస్లిం మైనారిటీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపి, వారితో కలిసి ఆయన ఇఫ్తార్ స్వీకరిస్తారు.

# మతసామరస్యాన్ని పెంపొందిద్దాం

**మొదటిపేజీ తరువాయి**

కార్యక్రమంలో సీఎంతో పాటు టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మహమ్మద్ అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,
సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి ,అసదుద్దీన్ ఒవైసీ, మైనార్టీ కార్పొరేషన్ చైర్మెన్ ఒబేదుల్లా కొత్వాల్, ముస్లిం మత పెద్దలు జామియా నిజామియా అమీర్ మౌలానా ముఫ్తీ ఖలీల్ అహ్మద్ సాహెబ్, మౌలానా ముఫ్తీ సయీద్ సాదిఖ్ మొహియుద్దీన్, మౌలానా రిజ్వాన్ ఖురేషి (మక్కా మస్జిద్ ఖతీబ్), మౌలానా హఫీజ్ పీర్ ఖాలిక్ అహ్మద్ సబీర్, మౌలానా ముఫ్తీ గియాస్ అహ్మద్ రషాది, మౌలానా సయ్యద్ నిసార్ హుస్సేన్, మౌలానా ఖాలిద్ సైఫుల్లా రెహ్మానీ, డా. అహ్సాన్ అలీ హమూమీ, సయ్యద్ సాదతుల్లా హుస్సైనీ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మెన్లు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..మైనార్టీల సంక్షేమానికి తమ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ముస్లింలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. అజహరుద్దీన్‌కు మంత్రి పదవి, సీనియర్ నేత షబ్బీర్ అలీకి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పదవులు ఇచ్చామనీ, ఎనిమిది మంది మైనార్టీ నేతలకు కార్పొరేషన్ చైర్మెన్ పదవులు ఇచ్చామని వివరించారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ, బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు తగిన ప్రాధానత్య ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రతి కార్యక్రమంలో మైనార్టీలకు సింహ భాగం ఇస్తున్నామని తెలిపారు.మైనార్టీ, మెజార్టీ అనే తేడా లేకుండా అంతా కలిసిమెలిసి దేశాన్ని ముందుకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో మైనార్టీలకు కాంగ్రెస ప్రభుత్వం నాలుగు శాతం రిజర్వేషన్లు కేటాయించడం వల్ల ఎంతో ముస్లిం పిల్లలు డాక్టర్లు, ఇంజినీర్లు అయ్యారని గుర్తుచేశారు. మీ ఆశీస్సులు ప్రభుత్వానికి కావాలన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారనీ, అప్రమత్తంగా ఉంటూ కలిసి మెలసి తెలంగాణ ను ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీనిచ్చారు

# మోగిన ఎన్నికల నగారా

**మొదటిపేజీ తరువాయి**

జ్ఞానేశ్‌కుమార్, కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలతో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తోందని సీఈసీ తెలిపింది.
అసోం, కేరళం, పుదుచ్చేరిల్లో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక పశ్చిమబెంగాల్ లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. తొలి విడత పోలింగ్ ఏప్రిల్ 23న, రెండో విడత పోలింగ్ ఏప్రిల్ 29న జరుగనుంది. మే 4న నాలుగు రాష్ట్రాలతోపాటు పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. అలాగే అదే రోజు ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది స్థానాలకు జరిగే ఉప ఎన్నిక ఫలితాలు కూడా వెల్లడిస్తారు.

**ముగియనున్న అసెంబ్లీల పదవీకాలం**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ పదవీకాలం 2026 మే 7తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీ పదవీకాలం 2026 మే 10తో ముగియనుంది. పుదుచ్చేరి అసెంబ్లీ పదవీకాలం 2026 మే 15తో ముగియనుంది. అసోం అసెంబ్లీ పదవీ కాలం 2026 మే 20తో ముగియనుంది. కేరళం అసెంబ్లీ పదవీకాలం 2026 మే 23తో ముగియనుంది. ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను కూడా ఈసీ పూర్తి చేసింది. క్షేత్ర స్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు ఆయా రాష్ట్రాల్లో పర్యటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 824 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 17.4 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం 2.19 కోట్ల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ విధుల్లో మొత్తం 25 లక్షల మంది అధికారులు పాల్గొననున్నారు.

**ఆరు రాష్ట్రాల్లో ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు బైపోల్స్**

దేశంలోని ఆరు రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. పోండా (గోవా), ఉమ్రేత్ (గుజరాత్), బాగల్ కోట్, దావణగెరె సౌత్ (కర్నాటక), రాహురి, బారామతి (మహారాష్ట్ర), కొరిడాంగ్ (నాగాలాండ్), ధర్మనగర్ (త్రిపుర) నియోజకవర్గాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఇందులో కర్నాటక, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ, గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల్లో ఖాళీ అయిన నాలుగు స్థానాలకు ఒక విడతలోనూ ఎన్నిక జరగనుంది.

**కర్నాటక, నాగాలాండ్, త్రిపురలో నాలుగు స్థానాలకు షెడ్యూల్**

గెజిట్ నోటిఫికేషన్ విడుదల: మార్చి 16 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: మార్చి 23 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: మార్చి 24 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: మార్చి 26 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 9 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

**గుజరాత్, మహారాష్ట్ర, గోవాలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు షెడ్యూల్**

గెజిట్ నోటిఫికేషన్ విడుదల : మార్చి 30 (సోమవారం)
నామినేషన్ల దాఖలు గడువు: ఏప్రిల్ 6 (సోమవారం)
నామినేషన్ల పరిశీలన: ఏప్రిల్ 7 (మంగళవారం)
నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఏప్రిల్ 9 (గురువారం)
పోలింగ్: ఏప్రిల్ 23 (గురువారం)
ఓట్ల లెక్కింపు: మే 4 (సోమవారం)

# ఎంపీ పుట్టా మహేశ్ కు టీడీపీ షోకాజ్ నోటీసు

**మొదటిపేజీ తరువాయి**

ఈ విషయంపై స్పందించిన చంద్రబాబు.. పుట్టా మహేశ్ నుంచి వివరణ కోరుతూ షోకాజ్ నోటీసులు జారీ చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే, డ్రగ్స్ కేసులో పుట్టా పట్టుబడిన వ్యవహారంపై పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని కూడా పల్లాను ఆదేశించారు.వ్యక్తుల బలహీనతలు, వ్యక్తిగత తప్పిదాల వల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. డ్రగ్స్ వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు ఎవరైనా సరే, ఉపేక్షించే ప్రసక్తే లేదని పార్టీ జాతీయ అధ్యక్షుడి హోదాలో ఆయన ఉద్ఘాటించారు. ఈ ఘటనపై పార్టీపరంగా కఠిన చర్యలు ఉంటాయనే సంకేతాలను ఇచ్చారు.

**స్పందించిన పుట్టా మహేశ్...**

హైదరాబాద్ శివారు మొయినాబాద్‌లోని ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీలో తాను డ్రగ్స్ తీసుకున్నట్టు వచ్చిన



కథనాలను ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ తీవ్రంగా ఖండించారు. స్టేషన్ బెయిల్‌పై విడుదలైన కొద్ది గంటలకే ఆయన ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, కేవలం స్నేహితులతో కలిసి డిన్నర్ కోసమే అక్కడికి వెళ్లానని స్పష్టం చేశారు.
తనకు ఎలాంటి చెడు అలవాట్లు లేవని, తనపై నియోజకవర్గ ప్రజలు, పార్టీ ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయనని పుట్టా మహేష్ అన్నారు. మీడియాలో వస్తున్న కథనాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు విచారణకు పూర్తిగా సహకరిస్తానని, త్వరలోనే అన్ని వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతానని తెలిపారు. శనివారం రాత్రి మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్‌హౌస్‌పై తెలంగాణ ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్) బృందం దాడి చేసింది. ఈ ఘటనలో ఎంపీ పుట్టా మహేశ్, రోహిత్ రెడ్డి సహా 11 మందిని అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, అక్కడ ఉన్నవారికి నిర్వహించిన పరీక్షల్లో రోహిత్ రెడ్డి సహా ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరిలో పుట్టా మహేశ్ కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.
అనంతరం, పుట్టా మహేశ్ సహా ఎనిమిది మందికి నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. మరోవైపు, పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, దాడి సమయంలో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న నమిత్ శర్మను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్, ఆర్మ్స్ యాక్ట్ సహా పలు సెక్షన్ల కింద మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముగ్గురు రిమాండ్

-మొయినాబాద్

రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో పోలీసులు ఆదివారం ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, అతని సోదరుడు రితేష్‌రెడ్డి, మరో వ్యక్తి నితేష్ శర్మ ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన టీడీపీ ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్‌తోపాటు మిగతా వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. ఈగల్ టీమ్ ఎస్పీ, చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, మొయినాబాద్ సబ్ ఇన్‌స్పెక్టర్ నయీముద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో శనివారం రాత్రి డ్రగ్స్ పార్టీ నిర్వహించారు.
ఈ పార్టీకి రోహిత్‌రెడ్డి, ఏపీ ఎంపీ మహేష్ కుమార్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే సోదరుడు రితేష్‌రెడ్డి, నమిత్, కౌశిక్ రవి, అర్జున్‌రెడ్డి, రవేష్, శ్రావణ్‌కుమార్, విజయకృష్ణ, సిరివేరి శరత్‌కుమార్, ప్రియాంకరెడ్డి హాజరయ్యారు. డ్రగ్స్ తీసుకుంటున్నారన్న పక్కా సమాచారం అందుకున్న ఎస్‌ఓటీ, ఈగల్ టీమ్ ఫాంహౌస్‌లో సోదాలు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 10 మంది పురుషులు, ఒక మహిళ ఉన్నట్టు గుర్తించారు. ముఖ్యంగా డ్రైవర్ సిల్వరి శరత్‌కు మార్ వద్ద నుంచి 0.26 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరుకు చెందిన ఓ అడ్వకేట్ ఈ డ్రగ్స్ తీసుకువచ్చారు. అతడే పార్టీకి డ్రగ్స్ సరఫరా చేసినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే పార్టీలో భారీగా విదేశీ మద్యం వినియోగించినట్టు పోలీసులు గుర్తించారు.

తనిఖీల్లో మొత్తం 48 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అదనంగా ఖరీదైన విదేశీ మద్యం బ్రాండ్ల బాటిళ్లను కూడా పోలీసులు సీజ్ చేశారు. స్విమ్మింగ్ పూల్ వద్ద ప్రత్యేకంగా పార్టీ ఏర్పాటు చేసి వీటిని వినియోగించినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇదిలా ఉంటే నిందితులను అదుపులోకి తీసుకుని డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఎంపీ మహేష్‌కుమార్ యాదవ్‌కు రాత్రి నెగటివ్ రాగా.. ఆదివారం నిర్వహించిన పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది.
మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపాటు మరో ఇద్దరిని ముందుగా శంషాబాద్ రూరల్ పీఎస్‌కు తరలించారు. అనంతరం కోర్టులో హాజరపరిచేందుకు తీసుకెళ్లారు. వీరిని జడ్జి ఎదుట హాజరుపరచగా.. వీరికి రిమాండ్ విధించారు. ఈ కేసులో ఉన్న ఎంపీ మహేష్‌కుమార్ యాదవ్‌తోపాటు ఇతరులకు నోటీసులు ఇచ్చి వదిలేశారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

**పోలీసులపై కాల్పులు**

ఈ ఘటనలో పోలీసులపై కాల్పుల ఘటన కలకలం రేపింది. పోలీసులు ఫాంహౌస్ వద్దకు వెళ్లిన సమయంలో పార్టీలో పాల్గొన్న ఓ వ్యక్తి గాల్లోకి కాల్పులు జరిపాడు. ఆ తుపాకీ మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తమ్ముడిదిగా పోలీసులు గుర్తించారు. జర్మనీకి చెందిన 32వ రివాల్వర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా ఒక లైవ్ రౌండ్, నాలుగు ఖాళీ కార్ట్రిడ్జ్‌ను కూడా పోలీసులు సీజ్ చేశారు.

**డ్రగ్స్ సరఫరాపై ఆరా..**

ఈ కేసులో మరిన్ని అంశాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారు, మరెవరైనా ఇందులో భాగస్వాములు ఉన్నారా అనే విషయాలపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. పార్టీ నిర్వహణ, తుపాకీ వినియోగం, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలన్నింటినీ పోలీసులు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

**రాజకీయ ప్రకంపనలు**

ఈ డ్రగ్స్ కేసు రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఫాంహౌస్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేది కావడం, ఈ పార్టీలో టీడీపీ ఎంపీ, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పాల్గొనడంతో రాజకీయ కోణం అలుము కుంది. ఈ కేసుపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ స్పందిస్తూ.. దీనికి బీఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డ్రగ్స్ టెస్ట్‌కు సిద్ధం కావాలని అన్నారు. దీనికి కేటీఆర్ కూడా స్పందించారు.
ఈ కేసులో ఎంతటివారున్నా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధమని ప్రకటించారు. అయితే ఈ కేసులో తన పేరు ప్రస్తావించే ప్రయత్నం చేయొద్దని, అలా చేస్తే న్యాయపరంగా చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో సైతం టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ మధ్య వార్ నడుస్తోంది. టీడీపీ ఎంపీని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసు రాజకీయంగా ఇంకెన్నీ మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

# చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షిద్దాం

**డి ఆర్ ఓ మాలోల**

**ఆకట్టుకున్న హెరిటేజ్ వాక్ ర్యాలీ...**

**అంబరాన్ని తాకిన గుత్తి కోట ఉత్సవాలు...**



**గుత్తి, మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్)**
సమాజంలోని ప్రతి ఒక్కరు చారిత్రక వారసత్వ సంపదను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి మా లోల పిలుపునిచ్చారు.
గత రెండు రోజులుగా గుత్తి పట్టణ కేంద్రంలో ఎంతో వైభవంగా గుత్తి కోట ఉత్సవాలు జరిగాయి.
ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం గుత్తి ఎమ్మెస్ క్రీడా మైదానం నుంచి గుత్తి కోట వరకు హెరిటేజ్ వాక్ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. జిల్లా రెవెన్యూ అధికారి మాలోల జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.
జిల్లా ప్రభుత్వ యంత్రాంగం
గుత్తి కోట సంరక్షణ సమితి , పురావస్తు మరియు పర్యాటక శాఖలు, వాకర్స్ అసోసియేషన్ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు, మెప్మా, ఐసిడిఎస్ తదితర శాఖల అధికారులు, ఉద్యోగులు ,సిబ్బంది స్థానిక నాయకులు విద్యార్థిని విద్యార్థులు తదితరుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ వేషాధారణలతో గుత్తి కోట ప్రాముఖ్యతను వివరిస్తూ కళాకారులు ప్రజలకు అభివాదం చేశారు.గురవయ్యల నృత్య ప్రదర్శనలు, మేళా తాళాలతో గుత్తి పురవీధులు మారుమోగాయి. గుత్తి కోట ప్రవేశ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఆర్ఓ



మాలోల మాట్లాడుతూ చారిత్రక ప్రదేశాలను సందర్శించడం ద్వారా పర్యాటక అభివృద్ధి ప్రోత్సాహాలు పెంపొందించడానికి అవకాశం ఉంటుందన్నారు. అనేక దశాబ్దాల కాలంగా గుత్తి కోటకు ప్రత్యేక చరిత్ర ఉందని అందువల్ల ప్రజలు ముఖ్యంగా నేటి యువత భావితరాలు అవగాహన కలిగి ఉండాలన్నారు. కళలు, సంస్కృతి ,చారిత్రిక కట్టడాలను పరిరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ ప్రదేశాలు దురాక్రమణలకు గురి కాకుండా సామాజిక బాధ్యతగా సంరక్షించుకోవాలన్నారు.
ర్యాలీలు చారిత్రక ప్రదేశాలు సంస్కృతి మరియు సాంప్రదాయాల అవగాహన కల్పించడానికి పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించబడతాయని అలాగే స్థానిక సంస్కృతి జీవనోపాధి మరియు పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యత తెలుసుకోవచ్చునన్నారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా మంత్రులు, ఎమ్మెల్యే ఎంపీ ఇతర ప్రజాప్రతినిధులు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం గుత్తి కోట అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై మరింతగా సహకరించాలన్నారు. ర్యాలీలో భాగంగా డిఆర్ఓ మాలోల మన్యం వీరుడు అల్లూరి సీత రామరాజు వేషధారణ, శ్రీకృష్ణదేవరాయలు, మన్రో , అలియా రాయల్, ఆదప్ప నాయుడు, రాణి రుద్రమదేవి ప్రదర్శనలు ఎంతగానో ఆకర్షించాయి. జిల్లా పర్యటకశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూప్రపంచ పటంలోగుత్తి కోట ప్రాధాన్యత సంతరించుకునే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.అంతకుముందు కళాకారుల ప్రదర్శనలు , గురవయ్యలు, గుర్రాల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో





గుంతకల్ డిఎస్పి శ్రీనివాస్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, పురావస్తు శాఖ అధికారి స్వామి నాయక్, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, తాసిల్దార్ పుణ్యవతి, హేమలత ,గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు విజయభాస్కర్, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ శివ ఐ ఎస్ డి ఎస్ డైరెక్టర్ శ్రీదేవి, మెప్మా విశ్వ జ్యోతి, రైల్వే డీజిల్ షెడ్ ఉద్యోగులు, లీగల్ అడ్వైజర్ సభ్యురాలు డా .పద్మావతి,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా పంపిణీ చేసిన అనంత



**అనంతపురం సంక్షేమం, మార్చ్ 15,(రిపబ్లిక్ న్యూస్):**
పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఆదివారం నగరంలోని పాతూరు నందు ఆల్ అమిన్ చారిటబుల్ ట్రస్ట్, రషీద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంకు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. త్యాగానికి ప్రతీక రంజాన్ అని, రంజాన్ ను పురస్కరించుకుని పేదలకు తోఫా ను ఇస్తున్న ఆల్ అమిన్ చారిటబుల్ ట్రస్ట్, రషీద్ మెమోరియల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. రషీద్ సేవలను ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో పండుగ జరుపుకునే విధంగా తోఫా పంపిణీ చేయడం హర్షణీయమని కొనియాడారు. కార్యక్రమంలో వైయస్సార్ సీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైపుల్లా బేగ్, ట్రస్ట్ సభ్యులు సుల్తాన్ ఆదాం, ముర్శిదా బేగం, నాయకులు మహమ్మద్ బాబా, ఖమర్ తాజ్, హఫీజ్ హరూన్ సాబ్, హఫీజ్, జాఫర్, లతీఫ్, ఆసిఫ్, సాధిక్, ముంతాజ్, సర్దార్, జాకీర్ హుసేన్, సాధిక్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు

## మద్దూరు నగర్‌లో మహిళా ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘన నివాళులు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 15)**
బహుజనుల ఆరాధ్యుడు కాన్షీరామ్ 92వ జయంతి సందర్భంగా కర్నూలు నగరంలోని మద్దూరు నగర్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శి చిరంజీవమ్మలు కలిసి కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పట్నం




రాజేశ్వరి మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని, ఆ దిశగా బహుజనులంతా ఐక్యమై పోరాడాలని కాన్షీరామ్ సూచించారని తెలిపారు. మహిళల పట్ల ఆయనకు ప్రత్యేక మద్దతు ఉండేదని, ఒక మహిళను ముఖ్యమంత్రిగా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని చెప్పారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక మార్పు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు కాన్షీరామ్ అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

# నిద్రలోనే శాశ్వత లోకాలకు..

- వాళ్ల స్వగృహంలోని యమదూత..
- వారి పాలిట ద్విచక్ర వాహనమే యమ పాశం..
- మోటార్ బైక్ నుంచి వచ్చిన విషవాయువు పీల్చి ఒకే కుటుంబానికి చెందిన తాత, మనువడు మనవరాలు తిరిగిరాని లోకాలకు..
- ఈ ఘటన విషాదకరం..
- చిన్నారుల మృతి ఎంతో కలచివేసింది..
- శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి..








**ఏపీ బ్యూరో, మార్చి 14 - (రిపబ్లిక్ న్యూస్) -**
ద్విచక్ర వాహనం నుండి వెలువడే కార్బన్ మోనాక్సైడ్ పీల్చి ఊపిరాడక ఒకే కుటుంబంలోని నలుగురు మృతి చెందిన ఘటన పలువురిని కలిచి వేసింది. ఈ విషాదకర ఘటన అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలోని త్యాగరాజ వీధిలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులు (కవల పిల్లలు) చరిత (8), చందన (8), మనవడు కార్తీక్ (15) వాళ్ల తాత రామచంద్రయ్య (75) నలుగురు తిరిగిరాని శాశ్వత లోకాలకు చేరుకున్నారు. పనికెళ్లాలని మిద్దెపై పడుకున్న భార్యాభర్తలు మురళీ, రేవతి కిందికొచ్చి చూడగా గదంతా పొగతో నిండుండి నలుగురు విగత జీవులుగా పడున్నారు. ఈ ఘటన చూసిన వాళ్లు గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్ళు పరుగున వచ్చి చూశారు. అప్పటికే వీళ్లు మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతితో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు కమ్ముకున్నాయి. ఈ ఘటన చూసిన స్థానికులు ప్రతి ఒక్కరు కంటతడి పెట్టారు. నలుగురు ప్రాణాలను బలితీసుకున్న కార్బన్ మోనాక్సైడ్ గ్యాస్ ఎంత ప్రమాదకరమో ఈ ఘటన మరోసారి గుర్తు చేసిందని స్థానికులు చేబుతున్నారు.
స్థానికులు వెల్లడించిన కథనం మేరకు మురళీ కి చెందిన ద్విచక్ర వాహనాన్ని మరమ్మత్తుల కోసం మెకానిక్ వద్ద వదిలాడు. బండి బాగు చేసిన మెకానిక్ బోర్ కొత్తదని రాత్రంతా వాహనాన్ని ఆన్ చేసి పెట్టాలని సూచించాడు. దాంతో ఆ వ్యక్తి బండిని స్టార్ట్ చేసి ఉంచి ఇంటి గడియ వేశాడు. కిటికీలు లేని చిన్న గదిలో బైక్ నుంచి వెలువడిన కార్బన్ మోనాక్సైడ్ పొగ నెమ్మదిగా గదంతా కమ్ముకుంది. అదే ఇంట్లో నిద్రపోతున్న నలుగురు ఆ విషవాయువును పీల్చి విగత జీవులయ్యారు. ఈ విషయాన్ని ఆదివారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వాహన మెకానిక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటన తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషను ఘటన స్థలానికి పంపి వివరాలను సేకరించారు. ఆ ఘటన చూసిన అలీమ్ భాషా సైతం కన్నీటి పర్యంతమయ్యారు. తన్నుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకున్న ఆగలేదు. వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తల్లితండ్రులకు ధైర్యం చెప్పారు. చిన్నారుల తల్లి రోదించి స్పృహ కోల్పోవడం చూసి స్థానికులు విచారం వ్యక్తం చేశారు. ఆపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. తీవ్ర దుఃఖం లో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి చెందిన నలుగురికి సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే ముగ్గురు పిల్లలు శాశ్వతంగా దూరమవ్వడం బాధాకరమైన విషయమని నిజ నిజాలు రాబట్టి ఆపై చర్యలు తీసుకోవాలని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పోలీస్ శాఖను కోరారు.

# ప్రేమ పేరుతో 22 లక్షలు మోసం

## - ట్రాన్స్ జెండర్ గీత ఆవేదన

**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 15,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామానికి చెందిన ట్రాన్స్ జెండర్ గీతను కల్లూరు మండలం చిన్నటేకూరు గ్రామానికి చెందిన వడ్డే పరశురాం ప్రేమ పేరుతో మోసం చేశాడని బాధితురాలు ఆరోపించింది. 2024 సంవత్సరం నుండి ప్రేమ పేరుతో తన వద్ద నుండి సుమారు 22 లక్షలు తీసుకున్నాడని గీత తెలిపింది. పరశురాం అసభ్యకరంగా మాట్లాడడంతో పాటు తన స్నేహితులు, మరియు కుటుంబ సభ్యుల ద్వారా ప్రాణహాని ఉందని గీత ఆవేదన వ్యక్తం చేసింది. తనకు పోలీస్ రక్షణ కల్పించాలని ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని కోరటం చేయడం జరిగింది



# ప్రపంచ మానవాళి మనుగడకే ప్రశ్నార్ధకంగా మారిన యుద్ధాన్ని ఆపాలి

**అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి**

**భారత్ పై అమెరికా పెత్తనాన్ని ఖండించండి**




ఓర్వకల్లు ప్రతినిధి మార్చి 15, (ప్రజా రిపబ్లిక్ న్యూస్) రాత్రి 7 గంటల సమయంలో ఓర్వకల్లు నన్నూరు కేతవరం గ్రామాలలో యుద్ధాన్ని ఆపాలి ప్రజల ప్రాణాలు కాపాడాలి అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని టార్చ్ లైట్లు వెలిగించి రైతు కౌలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన చేప్పటం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి ఎస్ మధుసూదన్ ప్రజాసంఘాల నాయకులు టి సూర్యనారాయణ మల్లేష్ నాగరాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ వారి ప్రయోజనాల కోసం ప్రపంచ ఆధిపత్యం కోసం యుద్ధాలను ప్రేరేపించి అనేకమంది చిన్నపిల్లలు ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తమ మాట వినని దేశాలను అనేక ఆంక్షలు పెట్టి ఇబ్బందులకు గురిచేసి ఆయా దేశాల ప్రభుత్వాలను పడగొట్టి అమెరికాకు అనుకూలంగా మార్చుకొని ప్రపంచ సంపదను కొల్లగొడుతున్నారని విమర్శించారు భారతదేశ వ్యవసాయ ఉత్పత్తులపై అమెరికా పెత్తనాన్ని రుద్దడం భారతదేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీయడమేనని విమర్శించారు ఈ యుద్ధాల వల్ల గ్యాస్ పెట్రోల్ డీజిల్ ఇతర వస్తువులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు ఇప్పటికైనా భారత ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమెరికా పెత్తనాన్ని ఖండించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బుగ్గ రాముడు షఫీ హరికుమార్ జగన్నాథం కేశవ శ్రీనివాసులు మద్దిలేటి చక్రపాణి మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# కూటమి నాయకులపై వరుస వివాదాలు

## ప్రభుత్వంపై ఎస్.వి. మోహన్ రెడ్డి విమర్శలు

**డ్రగ్స్ పార్టీలు, మహిళల వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు - రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని వ్యాఖ్య**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 15)**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నాయకుల తీరు వల్ల శాంతి భద్రతలు దెబ్బతిన్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం కర్నూలులోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు.
ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ మొయినాబాద్‌లోని ఫార్మ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు డ్రగ్స్‌ను నిర్మూలిస్తానని ప్రకటించిన ఆయన ఇప్పుడు అలాంటి ఘటనలో చిక్కుకోవడం దురదృష్టకరమని



వ్యాఖ్యానించారు.గత రెండు సంవత్సరాల్లో కూటమి నాయకులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా డ్రగ్స్ పార్టీలు, పేకాట శిబిరాలు నిర్వహించడం, మహిళలతో అనుచిత ప్రవర్తన వంటి ఘటనలు పెరిగాయని విమర్శించారు. టీడీపీ గుంటూరు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, తిరుపతి జనసేన ఇంచార్జి కిరణ్ రాయల్, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వంటి నాయకులు వివాదాల్లో చిక్కుకున్నారని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి బాధితులపైనే కేసులు నమోదు చేసే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యార్థులకు అందించే భోజనం, నీరు, పాలు కల్తీ అవుతున్నాయని, దీంతో పలువురు విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు.ఇటీవల కర్నూలు జిల్లా మంత్రి తమ పార్టీ నాయకత్వంపై వ్యాఖ్యలు చేస్తున్నారని, ప్రజలే త్వరలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఎస్.వి. మోహన్ రెడ్డి అన్నారు.



# భక్తిశ్రద్ధలతో సరస్వతి మాత, వినాయక ఆలయ ప్రారంభోత్సవం

**ఎమ్మిగనూరు, మార్చి, 15,(రిపబ్లిక్ న్యూస్ )**
జవహర్ నవోదయ విద్యాలయ బనవాసిలలో నూతనంగా నిర్మించిన సరస్వతి మాత, వినాయక ఆలయం ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య, విగ్రహ ప్రతిష్ఠ, యాగాలు, కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ పద్మావతి , కే వెంకటేశ్వర్లు, ఏకే బసవరాజ్,భాస్కర్, విద్యాలయ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పి టి సి మెంబర్స్ , విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.పద్మావతి హాజరయ్యారు.విగ్రహ ప్రతిష్ఠ: మూలవిరాట్టు ప్రతిష్ఠాపన వివరాలు.

**కుంభాభిషేకం: ఆలయ గోపురంపై కలశాల పూజా కార్యక్రమాలు.**





జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఈ పద్మావతి మాట్లాడుతూఈ ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్క సిబ్బందికి పూర్వ విద్యార్థులకు స్కూల్ విద్యార్థులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఆలయ నిర్మాణంలో ముందుండి నడిపించిన ఏకే బసవరాజ్ (పిజిటి హిస్టరీ), ఎస్ .భాస్కర్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, ఈ ఆలయ నిర్మాణం లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేయ చేశారు

# టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పై రేగుతున్న దుమారం..

## పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పలు పార్టీ నేతల డిమాండ్..







**ఏపీ బ్యూరో, మార్చి 15 - (రిపబ్లిక్ న్యూస్) -**
తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మెయినాబాద్ ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ పార్టీ కేసులో టీడీపీ నేత, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్‌కు స్టేషన్ బెయిల్ మంజూరయ్యింది. సోమవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆయనకు స్టేషన్ బెయిల్ ఇచ్చారు. టీడీపీ ఎంపీతో పాటు ప్రియాంక రెడ్డికి బెయిల్ వచ్చింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ పార్టీని శనివారం రాత్రి పోలీసులు భగ్నం చేసిన విషయం తెలిసిందే. పార్టీ జరుగుతుందనే పక్కా సమాచారంతో ఈగల్ టీమ్, ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఈ సమయంలో పైలట్ రోహిత్ రెడ్డి, టీడీపీ ఎంపీ మహేశ్ కుమార్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్నారు. శనివారం రాత్రి పోలీసుల రాకను గమనించిన పార్టీలో ఉన్న యువకులు వారిని అడ్డుకుని నానా హంగామా సృష్టించారు. ఈ సమయంలో 2 గ్రాముల కొకైన్‌తో పాటు ఒక తుపాకీ పట్టుబడింది. అయితే ఢిల్లీకి చెందిన నమిత్ శర్మ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి గాలిలో ఒక రౌండ్ కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. నమిత్ శర్మ కాల్పుల జరిపిన గన్ లైసెన్స్ రోహిత్ రెడ్డి సోదరుడు రితీష్ రెడ్డి పేరు మీద ఉందని చెప్పారు. ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందులో ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పైలట్ రోహిత్ రెడ్డి, నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి సోదరుడు రితేష్ రెడ్డి సహా పది మంది పేర్లున్నాయి. పట్టుబడిన వారికి తమ వద్ద ఉన్న డ్రగ్ టెస్టు కిట్ ద్వారా పోలీసులు పరీక్ష నిర్వహించగా అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి, రితేష్ రెడ్డి, నమిత్ శర్మ, పైలట్ రోహిత్ రెడ్డిలకు పాజిటివ్ వచ్చింది. అయితే ర్యాపిడ్ టెస్ట్ టీడీపీ ఎంపీకి నెగిటివ్ వచ్చింది. కానీ ఆదివారం ఉదయం రక్త నమూనాలను పరీక్షించగా టీడీపీ ఎంపీ కూడా డ్రగ్స్ వాడినట్లు నిర్ధారణ అయ్యింది. ఫామ్ హౌస్ వద్ద రెండు లగ్జరీ కార్లను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసుసులో టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ ప్రమేయంపై ఏపీ ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్ సీరియస్ అయింది. ప్రధాన నిందితులతో పుట్టా మహేశ్‌కు ఉన్న సంబంధాలు, డ్రగ్స్ పార్టీలు, ఇతర లావాదేవీలపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు లోతైన విచారణ చేయాలని నిర్ణయించారు. ప్రధానంగా డ్రగ్స్ నెట్‌వర్క్‌తో ఎంపీకి ఉన్న సంబంధాలపై ఆరా తీస్తున్నారు. ఇందులోభాగంగా ఇంటెలిజెన్స్ అధికారులు ప్రత్యేకంగా విచారణ చేపట్టారు. ఇక కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, సిపిఐ పార్టీ అధ్యక్షుడు నారాయణ మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఇంత బాధ్యతారహితంగా వ్యవహరిస్తారా అని షర్మిల ప్రశ్నించారు. తన పార్టీ ఎంపీకి డ్రగ్స్ టెస్టులో పాజిటివ్ వచ్చింది కదా. ఇప్పుడు చంద్రబాబు ఏం చర్యలు తీసుకుంటారని ఆమె నిలదీశారు. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన ఎంపీ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని, యువతను డ్రగ్స్ వాడమని ప్రోత్సహిస్తున్నారా అని షర్మిల మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి సిపిఐ పార్టీ అధ్యక్షుడు నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పుట్టా మహేష్ యాదవ్ ను పార్టీ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు..

# ఘనంగా అర్బన్ బ్యాంక్ 110వ మహాజనసభ

## చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్

**అనంతపురం సంక్షేమం, మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 110వ మహాజన సభను ఘనంగా నిర్వహించారు. ఆదివారం నగరంలోని స్థానిక సుభాష్ రోడ్డు నందు ఉన్న శ్రీకృష్ణదేవరాయ భవన్ నందు అనంతపురం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నందు 110వ మహాజన సభను అర్బన్ బ్యాంకు డైరెక్టర్ జె. రామాంజనేయులు గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బ్యాంకు చైర్మన్ డాక్టర్ జె ఎల్ మురళీధర్ విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జె ఎల్ మురళీధర్ మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ అనంతపురం ప్రజల ఆర్థిక పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని ,పేద మధ్యతరగతి కుటుంబాలు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవడానికి సామాన్యులకు అత్యంత చేరువుగా బ్యాంక్ కార్యకలాపాలు అందజేస్తున్నాయన్నారు. అందులో భాగంగా పేద మధ్యతరగతి కుటుంబాలలో ఆర్థిక వెలుగులో నింపడానికి పాలకవర్గం సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని తెలియజేశారు.ఈ ఆర్థిక సంవత్సరం 200 కోట్ల డిపోసిట్స్ ను సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని,






రిజర్వు బ్యాంక్ వారి ఆదేశాల ప్రకారం బ్యాంకు అఫ్ మేనేజ్ మెంట్ చేయడానికి బైలా సవరణకు ప్రతిపాదనలు పంపమన్నారు.ప్రిఫరెన్సియల్ షేర్స్ పెంచాడనికి కూడా మహాజన సభ యందు తీర్మానాలు ఉంచగా సభ్యులు ఏకాభిప్రాయంతో ఆమోదించడం జరిగిందన్నారు. అనంతరం బ్యాంకు సీఈఓ నవీన్ కుమార్ బ్యాంకు యొక్క 2026–27 సంవత్సరానికి అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఎన్ పి ఏ 0 శాతం కలిగి ఉందని, బ్యాంక్ షేర్ హోల్డర్లకు ఈ సంవత్సరం కూడా డివిడెండ్ ఇవ్వనున్నామని తెలియజేశారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి నెఫ్ట్ , ఆర్టిజిఎస్ తోపాటు త్వరలోనే ఏటీఎం కార్డు సదుపాయాలను అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ జిల్లాలో అనేక జాతీయ బ్యాంకులతో సైతం అర్బన్ బ్యాంక్ పోటీ పడి అగ్రస్థానంలో కొనసాగుతోందని భవిష్యత్తులో కూడా అర్బన్ బ్యాంక్ సేవలో అనంత ప్రజల ఆర్థిక అభివృద్ధికి తొడపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బ్యాంకు సీఈఓ నవీన్ కుమార్, వైస్ చైర్మన్ లు వడ్డే సుబ్రహ్మణ్యం ,ఎం చంద్రశేఖర్, బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్, పి కృష్ణకుమార్, బి.రమణయ్య, గోల్డ్ భాష , రోళ్ళ భాస్కర్, జె .రామాంజనేయులు , దెరంగుల వెంకటాద్రి,చింతా భాస్కర్ ,ఎల్ .అనిల్ నాయుడు, పుళ్ళప్ప, బ్యాంక్ మేనేజర్లు ఖాజా , మేఘన , చంద్రశేఖర్ , రాధ , మరివైజ్ బ్యాంకు సిబ్బంది ,ఉద్యోగులు పెద్ద ఎత్తున ఖాతాదారులు, డిపాజిట్ దారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ముమ్మరంగా నగరపాలక సంస్థ పన్ను వసూళ్లు

## ఆస్తి పన్ను వసూళ్లు 44.46 శాతం సెలవు రోజుల్లోనూ ప్రత్యేక కౌంటర్లు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 15)**



నగరపాలక సంస్థ పన్ను వసూళ్లను ముమ్మరం చేసింది. మరో రెండు వారాల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో మొండి బకాయిలను రాబట్టేందుకు రెవెన్యూ విభాగ సిబ్బంది నగరవ్యాప్తంగా వసూళు చేపడుతున్నారు. ఇప్పటివరకు ఆస్తి పన్ను వసూళ్లు 44.46 శాతానికి చేరి రూ.64.32 కోట్ల ఆదాయం నమోదైంది. తాగునీటి కొళాయి చార్జీల రూపంలో 35.54 శాతంతో రూ.6.74 కోట్ల వసూళ్లు పూర్తయ్యాయి.ట్రేడ్ లైసెన్స్ పాత రుసుములను యథావిధిగా కొనసాగించడంతో శానిటేషన్ సిబ్బంది వసూళ్లను వేగవంతం చేశారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహ కల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మీనగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.
మార్చి 31 వరకు సెలవు రోజుల్లో కూడా పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా కూడా పన్నులు చెల్లించే సౌకర్యం కల్పించారు.

# మాట నిలబెట్టుకున్న మధుర సర్పంచ్ నవీన్ గౌడ్



**హత్నూర :15 మార్చ్ 2026 ( రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా మధుర గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాధుర గ్రామంలో ఏ ఆడపడుచు వివాహం జరిగిన పుట్టింటి కానుకగా 10,116/- రూపాయలు ఇస్తా అని చెప్పి మాట నిలబెట్టుకున్నాడు ఈరోజు వెంకట గారి నీలమ్మ ఎ/0 భూమయ్య గారి కూతురు వివాహానికి 10,116/- రూపాయలు ఇచ్చి మాట నిలబెట్టుకున్న మనసున్న మహారాజు మన నవీన్ గౌడ్ సర్పంచ్ అన్న ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవి నవీన్ గౌడ్, మరియు ఉప సర్పంచ్, సువర్ణ నర్సింలు,కిషన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం కుటుంబాలకు ఆపన్న హస్తం

## టీడీపీ నాయకుడు నియాజ్ అహ్మద్ ఉదరం -ఎమ్మెల్యే చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ

**అనంతపురం మార్చి 15,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలో టీడీపీ నాయకుడు నియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆదివారం ఉదయం 11 గంటలకు రామ్ నగర్ క్యాన్ పెట్రోల్ బంక్ వద్ద క్యాన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటికి స్థానిక మైనార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా రంజాన్ తోఫా 2 వేల నిరుపేద ముస్లిం కుటుంబాలకు అందజేశారు.



**ఐదేళ్లలో జగన్ ఒక్కరికి కూడా రంజాన్ తోఫా ఇవ్వలేదు**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ
ఒక సామాన్య కార్యకర్త నియాజ్ అహ్మద్ 2వేల మంది ముస్లింలకు రంజాన్ తోఫా అందించడం అభినంద నీయమన్నారు. అయితే ఒక సామాన్య కార్యకర్త ఇంత చేస్తే గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్కరికి కూడా రంజాన్ తోఫా ఇవ్వలేదన్నారు. ముస్లిం మైనార్టీల కోసం చంద్రబాబు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక ముస్లిం మైనార్టీల పథకాలను పునరుద్ధరించారన్నారు. ఇమామ్ మౌజీన్లకు పెండింగ్ లో ఉన్న వేతనాలను రూ.90 కోట్ల మేర చెల్లించారన్నారు. అలాగే ముస్లిం మహిళలు వివాహాలకు ఆర్థిక సాయం, హజ్ యాత్రికులకు రూ.60 వేల రూపాయల ఆర్థిక సాయం ఇస్తున్నారన్నారు. బడ్జెట్ లో కూడా రూ. 6090 కోట్ల రూపాయలు మైనార్టీలకు కేటాయించారన్నారు. అనంతపురం నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి విమానాల వరకు అయ్యే ఖర్చు తానే భరిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అయితే
అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి తనవంతుగా సహాయమందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాలర్ భాష, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, టిడిపి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో పనిచేస్తున్న హోం గార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీలు చేయండి.

## ఇరు రెండు రాష్ట్రాల గవర్నమెంట్లకు హోంగార్డులు వేడుకోలు.

**విజయవాడ ప్రతినిధి, మార్చి 15,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
రెండు తెలుగు రాష్ట్రాల సీఎం లకు ఆంధ్రా స్థానికత గల హోంగార్డుల ఆంధ్ర బదిలీకి సమ ఆలోచనలు చేసి ఎక్కడి రాష్ట్ర వారిని అక్కడికి బదిలీలు చేయాలని ఇటు తెలంగాణ,అంటూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలకు హోం గార్డులు వేడుకుంటున్నారు. డ్యూటీలు ఇక్కడ, ఫ్యామిలీలు అక్కడ ఉండడంతో హోం గార్డులు డ్యూటీలు చేస్తూ సతమతమవుతున్నారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెంది తెలంగాణాలో పనిచేస్తున్న హోం గార్డులను సొంత రాష్ట్రానికి బదిలీ చేసేలా ఏపీ అదేవిధంగా, ఏపీలో డ్యూటీలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర హోంగార్డులను తెలంగాణకు పంపియాలని ఇరు రెండు రాష్ట్రాల గవర్నమెంట్లను హోం గార్డులు వేడుకుంటున్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హోం గార్డు ఉద్యోగాలకు సెలక్ట్ అయ్యామని, రాష్ట్ర విభజన జూన్, 2014 జరిగిన తరువాత మేము తెలంగాణలో ఉండిపోవలసి వచ్చిందని హోంగార్డులు వివరించారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చడం జరిగిందని, కాని హోంగార్డులను మార్చలేదని, హోంగార్డులు ఆవేదన



చెందుతున్నారు.మా కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. దీని వల్లన మేము ఉద్యోగం చేయాలంటే కన్నీటి గాథలు వినిపిస్తున్నారు. తెలంగాణలో దాదాపుగా 200 మంది హోంగార్డులు ఉన్నారు. అదేవిధంగా ఆంధ్రలో కూడా దాదాపు 200 మంది తెలంగాణ వాళు ళ ఉన్నారు. డ్యూటీలు అక్కడ కుటుంబాలు ఇక్కడ ఉండటం వలన, మానసికంగా, కుటంబపరంగా, డ్యూటీకి రవాటానికి రవాణా పరంగా, ఆర్థికంగా పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాము. మా తల్లితండ్రులు వృద్ధాప్యంలో ఉండంటం వలన, మేము వారిని చూసుకోలేకపోతున్నాం. ఆంధ్రప్రదేశ్ కు చెందిన మేము తెలంగాణలో ఉంటున్నాము. మాలో కొంతమంది పిల్లలు తెలంగాణలో చదువుతున్నారు. భవిష్యత్తులో వాళ్ళు ఆంధ్రప్రదేశ్ స్థానికతను కోల్పోవాల్సిన ఇబ్బందులు కలుగుతున్నాయి. కాబట్టి మేము వేడుకుంటున్నాంఅని ఆంధ్ర స్థానిక కలిగిన హోంగార్డ్స్ సంఘం కూడా ఇటీవల ప్రభుత్వానికి విన్నపాన్ని మీడియా,పత్రికల ద్వారా తెలియజేయడం కూడా జరిగింది.ఇంత సున్నితమైన అంశాన్ని కొన్ని తరాలుగానున్న స్థానికతను కోల్పోయే అంతటి పరిస్థితిని ప్రభుత్వాలు తీసుకొని రావడం సరైనది కాదని మేధావులు ప్రజా సంఘాలు అభిప్రాయపడుతున్న తరుణంలో ఇటువంటి స్వల్ప విషయాలపై ప్రభుత్వాలు తీరు విస్మయాన్ని కలిగిస్తుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్న తరుణంలో తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించి అల్పాదాయ ఉద్యోగులుగా శాశ్వత సేవలు అందిస్తున్న హోంగార్డ్స్ ఉద్యోగాలను పూర్తి స్థాయిలో న్యాయం చేయవలసిన ఆవశ్యకత లేకపోలేదని న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు.కావున ఇప్పటికైనా ఆశిద్దాం ఇరు రెండు ప్రాంత రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తక్షణమే ఈ సున్నితమైన అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం చేస్తుందని మేమందరం వేడుకుంటున్నాం.

# అవుకు గ్రామంలో ఘనంగా ఇఫ్తార్ విందు

**అవుకు మార్చి 15 రిపబ్లిక్ (న్యూస్)**
అవుకు గ్రామంలోని సెంటర్ వీధి సమీపంలో ఉన్న మసీద్‌లో రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఈ ఇఫ్తార్ విందును అవుకు ఎస్సై జి. అశోక్ ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు గ్రామంలోని ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై విందులో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎస్సై జి. అశోక్ సీఐ మంజునాథరెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం శాంతి, సహనం, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం మరియు ఐక్యతతో కలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు.
కార్యక్రమంలో సీఐ మంజునాథరెడ్డి, ఎస్సై అశోక్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొని విందు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఇఫ్తార్ విందు ప్రశాంత వాతావరణంలో కొనసాగగా, ముస్లిం సోదరులు ఉపవాస విరమణ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మత పెద్దలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో అక్షరాంధ్ర పరీక్షలు

### జిల్లాలో 99.98 శాతం హాజరు పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. ఏ.సిరి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 15)**
అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అభ్యాసకులకు నిర్వహిస్తున్న పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు.ఆదివారం కర్నూలు నగరంలోని శ్రీరాం నగర్‌లో ఉన్న నగర పాలక ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లు పరిశీలించి అభ్యాసకులతో మాట్లాడారు.
అభ్యాసకులు పరీక్షలను చక్కగా రాస్తున్నారని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 1,62,235 మంది అభ్యాసకులు ఉండగా, వారిలో 1,62,204 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అక్షరాంధ్ర పరీక్షలకు జిల్లాలో 99.98 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు.ఇప్పటికే అభ్యాసకులు రాసిన పేపర్లను సరిచేసి మార్కులు నమోదు చేసి యాప్‌లో అప్లోడ్ చేసే ప్రక్రియను చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గోనె సంచుల కోసం జొన్న రైతుల నిరీక్షణ

### పట్టించుకోని అధికారులు


కొనుగోలు కేంద్రానికి జొన్నలు తరలిస్తున్న ట్రాక్టర్ (ఫైల్ ఫోటో)

**బండి ఆత్మకూరు,మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):-** గత ఏడాది జొన్న కొనుగోలు కేంద్రాల్లో జొన్నలు విక్రయించిన రైతులు గోనే సంచుల కోసం నిరీక్షిస్తున్నారు. దాదాపు సంవత్సర కాలంగా సంచుల కోసం వారు ఎదురుచూపులు చూస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన జొన్న పంటను అమ్ముకునేందుకు ప్రభుత్వం జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం రైతుల నుంచి జొన్నలు కొనుగోలు చేసింది. బండి ఆత్మకూరు మండలంలోని పరమటూరు, భోజనం, ఎర్రగుంట్ల పై తది తర గ్రామాలతో పాటు భోజనం పొలిమేరలోని పెసర వాయి గ్రామ రైతుల నుంచి కూడ అధికారులు జొన్నలు కొనుగోలు చేశారు. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంట అమ్ముకోవడానికి సిద్ధంగా ఉన్న రైతులకు ప్రభుత్వమే గోనే సంచులు అందించి జొన్నలు కొనుగోలు చేయాల్సి ఉంది. కానీ ఆనాటి పరిస్థితుల్లో రైతులకు సకాలంలో గోనె సంచులు అందక రైతులు ఒక్కొక్క సంచి రూ25 నుంచి రూ 30 రూపాయల చొప్పున కొనుగోలు చేసి వాటిల్లో జొన్నలు నింపుకొని ట్రాక్టర్ల ద్వారా నంద్యాలలోని గోదాముకు తరలించారు. అప్పటికే జొన్నలు ఆరబెట్టేందుకు నాన అవస్థలు పడిన రైతులకు అదనంగా గోనెసంచుల కొనుగోలు భారం పడింది. అప్పటికే ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జొన్నలు ఆరబెట్టుకోవడానికి కూడా అవకాశం లేకుండా ఉన్నప్పటికీ రైతులు రేయింబవళ్ళు కష్టపడి జొన్నలు ఆరబెట్టి కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి రైతు సేవ కేంద్రాల్లో వారి పేర్లు నమోదు చేయించుకున్నారు. ఆ తర్వాత సకాలంలో ప్రభుత్వం నుంచి గోనె సంచులు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎన్నో ఇబ్బందులు పడి జొన్నలు కొనుగోలు కేంద్రంలో విక్రయించి ఏడాది పూర్తి కావస్తున్న నేటికీ సంచులు అందకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా సుమారు 20 వేలకు పైగా గోనె సంచులు అందాల్సి ఉందని రైతులు తెలిపారు. ఇదే విషయంపై మార్క్ ఫైడ్ అధికారులను పలుమార్లు రైతులు అడిగిన వారి నుంచి పొంతనలేని సమాధానం వస్తుందని బాధిత రైతులు ఆరోపించారు. ప్రభుత్వం నుంచి గోనె సంచులు వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని అధికారులు చెబుతున్నట్లు రైతులు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు స్పందించి ఏడాది కాలంగా గోన సంచుల కోసం ఎదురుచూస్తున్న జొన్న రైతులకు సంచులు అందించి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ం

# మహిళా సాధికారతకు ఐక్య సందేశం

### ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**అనంతపురం ప్రతినిధి, మార్చి 15,(రిపబ్లిక్ న్యూస్):**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతపురం నగరంలోని జిల్లా గ్రంథాలయ ఆడిటోరియంలో ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. సమాచార హక్కు పరిరక్షణ సంఘం ఫౌండర్ ఏ. హన్నురప్ప పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు ఆర్టీఐ ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ కురుగుంట గోవిందు, శ్రీ సత్యసాయి జిల్లా సెక్రెటరీ ఎం.ఎస్. మూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల పాత్ర, వారి సాధికారత, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై వక్తలు విస్తృతంగా చర్చించారు.

**మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి**
ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకుని సమాజంలో ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు.సమాచార హక్కు చట్ట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, మహిళా కార్యకర్తలు, ఆర్టీఐ కార్యకర్తలు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న చిన్నారికి ఆర్థిక సాయం

### టిడిపి నాయకుల చేతుల మీదుగా రూ.10 వేల సహాయం



**శింగనమల సంక్షేమం,మార్చి 15,(రిపబ్లిక్ న్యూస్):**
అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి, బాబయ్య రామచంద్ర చేతుల మీదుగా ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కేశవాపురం గ్రామానికి చెందిన జోన్నే ఓబన్న మనవరాలు అక్షయ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కేశవరెడ్డి, చిన్నారి చికిత్స కోసం రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని టిడిపి నాయకుల చేత అందజేసే విధంగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో ముంటిమడుగు కేశవరెడ్డి ఎప్పుడూ ముందుంటారన్నారు. ఆపద, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు తెలిపారు. కేశవరెడ్డి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడతారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి అడుగుజాడల్లో తనయుడు

## "చమన్ సాబ్ రంజాన్ తోఫా" పంపిణీ

### ముఖ్య అతిథులుగా ఎంపీ అంబిక, ఎమ్మెల్యే దగ్గుబాటి



**అనంతపురం , మార్చి 15,(రిపబ్లిక్ న్యూస్ ):**
తండ్రి అడుగుజాడల్లో తనయుడు తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ సేవా స్ఫూర్తితో పేద ముస్లిం కుటుంబాలకు "చమన్ సాబ్ రంజాన్ తోఫా "సు పంపిణీ చేశారు.
పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నిర్వహించే "చమన్ సాబ్ రంజాన్ తోఫా" కార్యక్రమం ఆదివారం అనంతపురం జిల్లా పరిషత్ ప్రాంగణంలోని చమన్ సాబ్ కళావేదికలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చమన్ సాబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చమన్ సాబ్ గారి సతీమణి రమీజా బేగం, వారి కుమారుడు, టీడీపీ యువ నాయకుడు, నూర్బాషా దుదేకుల సంఘం అధికార ప్రతినిధి డాక్టర్ ఉమర్ ముక్తార్ నిర్వహించారు.
ఈ సందర్భంగా అనంతపురం నగరం, పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 3 వేలకు పైగా పేద ముస్లిం కుటుంబాలకు "చమన్ సాబ్ రంజాన్ తోఫా" గా నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై రంజాన్ స్ఫూర్తిని ప్రతిబింబించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షిబ్లీ గార్లు పాల్గొన్నారు. అలాగే టీడీపీకి చెందిన సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడారు చమన్ సాబ్ తన రాజకీయ జీవిత ప్రారంభం నుంచే ఎంతో అండగా నిలిచారని, ఆయనతో తనకు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమని తెలిపారు. ప్రజల పట్ల చమన్ సాబ్ గారికి ఉన్న సేవా భావం అందరికీ ఆదర్శమని ఆయన అన్నారు.
అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫారూక్ షిబ్లీ గార్లు మాట్లాడుతూ చమన్ సాబ్ గారి సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళు న్న డాక్టర్ ఉమర్ ముక్తార్ ను అభినందించారు. చిన్న వయసులోనే వేలాది కుటుంబాలకు సేవ చేస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకురావడం ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. చమన్ సాబ్ గారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లి నియోజకవర్గం లో శాసనసభ్యులు విస్తృత పర్యటన..

**- పలు గ్రామాల్లో జరిగిన గంగ దేవర్లకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన - పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి**
**- రాష్ట్రానికి రాజు రైతే..**
**- రైతు పండిస్తేనే పంట - లేకుంటే బీడు..**
**- కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని అస్తవ్యస్తమే..**
**- చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధరలు లేక రైతన్నల కంట కన్నీరు..**






**ఏపీ బ్యూరో, మార్చి 15 - (రిపబ్లిక్ న్యూస్) -**
గ్రామాల్లో భక్త పార్వస్యంగా అనాదిగా వస్తున్న సంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ గ్రామాల వాతావరణాన్ని అలవరపరుస్తున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని బి. కొత్తకోట మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో గ్రామస్తుల భక్త పారవశ్యం లో గంగ దేవర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పోలిమేరలో అమ్మవారి ని ప్రతిష్టించినప్పటి నుంచి అమ్మవారికి బోనాలు, డప్పు వాయిధ్యాల మధ్య బాణసంచాలు పేలుస్తూ మహిళా భక్తులు ఊరేగింపుతో వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మొక్కులు ఉన్న భక్తులు జంతు బలులను ఇచ్చారు. అంతే కాకుండా గంగ దేవర్ల సందర్భంగా గ్రామస్థులు బంధువులను, స్నేహితులను ఇంటికి పిలిపించుకుని విందును ఏర్పాటు చేయించారు. మరో ఇద్దరి అమ్మవార్లను పూజించి బోనాలను సమర్పించారు. ఊరేగింపు తో బాణసంచాలు పేల్చుతూ పొలిమేర వద్ద అమ్మవార్లను వదిలిపెట్టారు. ఆదివారం గ్రామాల్లో జరిగిన గంగ దేవరకు బి కొత్తకోట జడ్పీటీసీ రామచంద్ర యాదవ్, గ్రామస్తులు, గ్రామ పెద్దలు, వైసీపీ శ్రేణులు ఆహ్వానం మేరకు తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన వెంట రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సురేంద్రనాథ్, ఐటీ వింగ్ మొరవపల్లి శివారెడ్డి, తంబళ్లపల్లి బూత్ కమిటీ అధ్యక్షుడు నరేంద్ర, చిన్ని కృష్ణ, రాయల సలీం, జాబీర్, సాయి, నక్క మహేష్, వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షుడు షేక్ అయూబ్ భాష లు పాల్గొన్నారు. గ్రామాల్లోకి విచ్చేసిన ద్వారకానాథ్ రెడ్డిని బాణాసంచా పేలుస్తూ, పూల వర్షం కురిపిస్తూ గజమాలతో, పూలమాలలతో ఘనంగా ఆహ్వానం పలికారు. గ్రామస్తులకు అభివాదం చేస్తూ గ్రామ పెద్దలను ఆప్యాయంగా పలకరిస్తూ యువతను ఆత్మీయంగా పలకరించి కరచాలమందిస్తూ గంగమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. గ్రామస్తుల మమైకంలో అమ్మవారిని దర్శించుకొని వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు. ఈయన రాకతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. రామచంద్ర యాదవ్ స్వగృహంలో విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలు గ్రామాభివృద్ధి సాధించాలని గంగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజల ఆరోగ్యం చల్లగా ఉండాలని ఆరోగ్యాలు ప్రసాదించాలని సుఖశాంతులతో వర్ధిల్లాలని ద్వారకానాథ్ రెడ్డి ఆకాంక్షించారు. గ్రామాలలోని రైతన్నలు ఎక్కువగా వ్యవసాయంపైనే ఆధారపడ్డారు. అమ్మవారి చల్లని దీవెనలతో ఈసారి బాగా వర్షాలు కురిసి రైతులు పండించిన పంటలు చేతికొచ్చి వారిని లాభసాటిగా నడపాలని వేడుకున్నారు. రైతన్నల చేతి మట్టి భూమిలోకి పోతేనే మనమంతా మూడు పుట్లా కడుపు నింపుకుంటామని వాళ్లు పండించకపోతే మనం కడుపు నింపుకోలేమని ఏనాటికైనా రాష్ట్రానికి రాజు రైతేనని కూటమి ప్రభుత్వం రైతన్నలను పట్టించుకోవట్లేదు. రైతన్నలు పండించిన ఏ పంటకు సరైన గిట్టుబాటు ధరలు లేదు. చేతికొచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అలాగే వదిలేస్తున్న ఘటనలు ఎన్నో చూస్తున్నాం. టమోటా పంట బాగా వచ్చిన కాయలను కొనే నాథుడు లేదు. రైతన్నల కళ్ళలో కన్నీళ్లు కారుస్తున్నారు. ఈ శాపం రాష్ట్రానికి ఖచ్చితంగా తగులుతుంది. వాళ్ల ఉసురు కూటమినేతలకు తగులుతుంది. వాళ్లు అధికారాన్ని చేపట్టినప్పటి నుంచి సకాలంలో వర్షాలు పడ్డా వాళ్లు పండించిన పంటలకు ధరలు లేవు. రైతు పండిస్తేనే పంట. లేకుంటే బీడు. ఇకనైనా కూటమి ప్రభుత్వం రైతన్నలను విస్మరించకుండా అన్ని విధాలుగా వాళ్లను ఆదుకోవాలని ద్వారకానాథ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలన లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రైతన్నలను ఆదుకునేందుకు అన్ని రకాల పథకాలను అందించారు. సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వమే వారి వద్ద కొని రైతులను ఆదుకుంది. ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేది. ఆర్ బి కే వ్యవస్థను జగన్ మోహన్ నే తీసుకొచ్చింది. కానీ ప్రస్తుత కూటమి పాలనలో ఆర్.బి.కె వ్యవస్థ కనుమరుగైపోయింది. ఇలా అయితే రైతులు బతికేది ఎలాగా అంటూ ద్వారకానాథ్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమాల్లో కేశవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బయ్యా రెడ్డి, రామసుబ్బారెడ్డి, లోకనాథ్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# డయాలసిస్ పేషెంట్‌పై దాడి

**వైద్యం కోసం రూ.5.61 లక్షలు తీసుకొని టోకరా**
**డబ్బులు అడిగితే"చంపేస్తాం"అంటూ బెదిరింపులు**
**పాతూరు గాంధీ విగ్రహం వద్ద ఘటన**
**న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి**



దాడిలో గాయపడిన గంగన్న (65) (డయాలసిస్ వ్యక్తి)

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 15, అనంతపురం**
అనారోగ్యంతో బాధపడుతున్న కూతురి వైద్యం కోసం సాకే బోయ సుబ్రహ్మణ్యం రూ.5.61 లక్షలు అప్పుగా తీసుకుని డబ్బులు ఇచ్చిన వ్యక్తిపైనే దాడి చేసి తిరిగి డబ్బులు చెల్లించకుండా టోకరా పెట్టిన సంఘటన అనంతపురంలోని వేణుగోపాల్ నగర్లో చోటు చేసుకుంది.శనివారం ఉదయం నగరంలోని పాతూరు గాంధీ విగ్రహం వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది.దాడిలో గాయపడిన డయాలసిస్ వ్యక్తి చికిత్స కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి వచ్చారు. గాయపడిన డయాలసిస్ వ్యక్తి గంగన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ అనంతపురం వేణుగోపాల్ నగర్‌కు చెందిన కేసీ గంగన్న (65) ఫుడ్ కార్పొరేషన్‌లో జిల్లా మేనేజర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందానన్నారు. ఈ క్రమంలో అనంతపురానికి చెందిన సాకే బోయ సుబ్రహ్మణ్యం తన కూతురుకు ఆరోగ్యం బాగాలేదని అత్యవసరంగా చికిత్స చేయించాల్సి ఉందని చెప్పారు. దీంతో గంగన్నఅనే వ్యక్తి మానవతా దృక్పథంతో రూ.5 లక్షల 61 వేల రూపాయలను సాకే బోయ సుబ్రహ్మణ్యం కు ఇచ్చానన్నాడు. అయితే నాలుగైదు సంవత్సరాలుగా డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని గంగన్న ఆరోపించాడు. శనివారం ఉదయం డబ్బుల విషయం మాట్లాడదామని పాతూరు గాంధీ విగ్రహం వద్దకు పిలిపించుకున్న సుబ్రహ్మణ్యం, కుటుంబ సభ్యులు కొడుకు, కూతురుతో కలిసి అక్కడికి వెళ్లిన గంగన్నపై దుర్భాషలాడుతూ కిందపడేసి దాడి చేశారని వాపోయాడు. అంతేకాకుండా "డబ్బులు అడిగితే చంపేస్తాం" అంటూ కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు కిడ్నీలు పాడవడంతో వివిధ ఆసుపత్రులలో గంగన్న డయాలసిస్ చికిత్సలు పొందుతున్నాడు.. ఇచ్చిన డబ్బులు బోయ సుబ్రహ్మణ్యం తిరిగి ఇవ్వకపోవడంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురై ఆరోగ్యం మరింత క్షమించడంతో రెండు కిడ్నీలు పాడయ్యాయన్నారు. బెంగళూరు సెయింట్ జాన్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఇప్పటికే దాదాపు రూ.10 లక్షలు ఖర్చు అయినట్లు తెలిపారు. బెంగుళూరులోనే కాక అనంతపురం ఆసుపత్రులలో డయాలసిస్ కోసం సుమారు రూ.10 లక్షలు ఖర్చు చేసినట్లు చెప్పారు. దాదాపుగా ఇప్పటికే రూ.20 లక్షలు డయాలసిస్ వైద్యం కోసం ఖర్చు చేసినట్లు కన్నీరు మున్నీరుగ విలపించారు. అయితే బాయ్ సుబ్రహ్మణ్యం నవోదయ కాలనీలో ఒకటిన్నర సెంటు స్థలం రాసి ఇస్తానని చెప్పి డబ్బులు తీసుకున్నారని, ఇప్పుడు అదే స్థలాన్ని చూపిస్తూ తిరిగి తన నుంచే అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నారని గంగన్న ఆరోపించాడు. ఇచ్చిన డబ్బులను ఇవ్వమని అడిగితే సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు తనపై దాడి చేయడమే గాక, చంపుతామంటూ బెదిరిస్తున్నారు అంటూ వాపోయాడు. డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వకపోగా దాడి చేసి బెదిరింపులకు దిగుతూ చంపుతామంటున్న సాకే బోయ సుబ్రమణ్యం, అతని కుటుంబ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని కోరారు.

# 29వ వార్డు కాలని లోని సమస్యలు పరిష్కరించాలని

## ఈనెల24న కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందుజరుగు ధర్నాను జయప్రదం చేయండి

## -భారత కమ్యూనిస్టు(సిపిఐ) పార్టీ పిలుపు

**కల్లూరు ప్రతినిధి, మార్చి 15,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే జగన్నాథం జూ× నగర సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావుసిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు శ్రీ రామచంద్ర నగర్ పార్వతి నగర్ రామకృష్ణ నగర్, లోని ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలను తెలుసుకుని 29వార్డు సమస్యల పరిష్కారం కొరకు 24. 3. 26.న కర్నూలు కలెక్టర్ ఆఫీస్ ముందుజరుగు ధర్నానుజయప్రదంచేయాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైవారు

మాట్లాడుతూ కర్నూలు నగరం వార్డులోని శ్రీ రామచంద్ర నగర్ లో మున్సిపల్ వాటర్ సక్రమంగా రాకపోవడం లేదని వేసవికాలం మొదట్లోనే ఉన్నాం మనం అప్పుడే ,మంచినీటి సమస్య, ఏర్పడింది కనుక తక్షణమే మంచినిటిని సమస్యలు పరిష్కరించాలని గతంలో మున్సిపల్ కమిషనర్ వచ్చినప్పుడు ఇక్కడ బూస్టర్ వేసి శ్రీ రామచంద్ర నగర్లోని ప్రజలకు




అవసరమైన మంచినీటిసమస్య పరిష్కారం చేస్తానన్నారు ఆ బూస్టర్ సంగతి ఇంతవరకు అర్థం కాని పరిస్థితి అలాగే ఇక్కడ నివసిస్తున్న పేద మధ్యతరగతి కుటుంబాల వారికి సొంత ఇంటి కల కలగానే ఉండిపోయింది కనుక వారికి పట్టణ ప్రాంతంలో నివాసయోగ్యంగా ఉండే విధంగా ప్రతి నిరుపేదకు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సహాయం చేయాలని మేము అధికారంలోకి వస్తే చేస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఈ విషయం చెప్పి ఓట్లేపిచ్చుకున్నారు కనుక అది నెరవేరే విధంగా చూడాలని అలాగే ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పారు అవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు ఏదో నూటికి పది పర్సెంట్ మాత్రమే జరిగినట్లు అర్థమవుతుందని పేద ప్రజలకు ఏమాత్రం మూడు సిలిండర్లు సరిపోవు రెండు నెలలకు ఒక సిలిండర్ వచ్చే విధంగా చూస్తే బాగుంటుందని అలాగే ఇక్కడ నివసిస్తున్న వారికి కొందరికి రేషన్ కార్డులు రాలేదు మరికొందరికి మార్పులు చేర్పులు జరగడం లేదు. మరికొందరికి ఈ రేషన్ కార్డు సమస్య వల్ల పెన్షన్లు రావడం లేదు అర్హత ఉన్నవారికి కొత్త పెన్షన్లు ఇంతవరకు లేదని రావడంలేదని ఇవన్నీ సమస్యలు నెరవేరాలని

ప్రజా సమస్యలు నెరవేరే విధంగా కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు సిపిఐ బృందం గడపగడపకు తిరిగిన కార్యక్రమంలో ఎన్ రామాంజనేయులు రబియా మల్లేశ్వరి మజీద్ గౌస్మియా రాము సోఫియా మదర్ వలి సత్యమ్మ మొదలగు వారుపాల్గొన్నారు

# కోటి మల్లేష్ ఆకస్మిక మృతి

## ఆర్ఈఎఫ్ ఆధ్వర్యంలో సంతాప సభ



**రిపబ్లిక్ క్రైమ్, మార్చు 15, అనంతపురం**



బడుగు, బలహీన వర్గాల ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్ఈఎఫ్) జిల్లా గౌరవాధ్యక్షుడు కోటి మల్లేష్ ఆకస్మిక మరణం పట్ల ఆర్ఈఎఫ్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. స్థానిక ఉపాధ్యాయ భవనంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్. రామచంద్ర అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధన కోసం కోటి మల్లేష్ జీవితాంతం కృషి చేశారని గుర్తుచేశారు. బడుగు బలహీన వర్గాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు వలగొండ రామకృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ, జిల్లా అధ్యక్షుడు ముత్యాలరాజు, రాయలసీమ అధ్యక్షుడు ఆదినారాయణతో పాటు వివిధ సంఘాల నాయకులు, న్యాయవాదులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కోటి మల్లేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# చిన్న వయసు నుంచే క్రమబద్ధంగా చదివితే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

## జేఈఈనీట్ అవగాహన కార్యక్రమంలో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఏ.వి. రమణారెడ్డి సూచనలు








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 15)**

విద్యార్థులు చిన్న వయసు నుంచే క్రమబద్ధంగా చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ఏ.వి. రమణారెడ్డి సూచించారు. ఆదివారం కర్నూలు నగరంలోని డీవీఆర్ మెన్షన్‌లో బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో, ఫిజిక్స్ వాలా సంస్థ సహకారంతో విద్యార్థులు మరియు తల్లిదండ్రుల కోసం జేఈఈ మరియు నీట్ అవగాహన (ఓరియంటేషన్) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ ఏ.వి. రమణారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ హనీఫ్, సీఈఓ చరితా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుకుంటూ తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా నిపుణులు జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) మరియు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) పరీక్షల ప్రాముఖ్యత, పరీక్షల విధానం, ముందుగానే ప్రణాళికతో సిద్ధమయ్యే మార్గాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఫిజిక్స్ వాలా సంస్థకు చెందిన నిశాంత్ మిశ్రా (క్లస్టర్ బిజినెస్ హెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) మరియు డా. వెలగపూడి సాయిరామ్ (సెంట్రల్ హెడ్) పాల్గొని విద్యార్థులకు విలువైన మార్గదర్శకత్వం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని పోటీ పరీక్షలపై స్పష్టమైన అవగాహన పొందారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, ఫిజిక్స్ వాలా బృందం, పాల్గొన్న విద్యార్థులుతల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# రెండవ రోజు కనులవిందుగా

# గుత్తి కోట ఉత్సవాలు




**గుత్తి మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్ )**

గుత్తి పట్టణంలోని ఫుట్ బాల్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రెండవ రోజు ఘనంగా జరుగుతున్న గుత్తి కోట ఉత్సవాలు - 2026..

కార్యక్రమంలో పాల్గొన్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ కలెక్టర్ ఓ ఆనంద్ జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ముందుగా అనంతపురం శ్రీ నృత్య కళానిలయం గురు ఎస్ఎంటి సంధ్యమూర్తి టీం వారి శివపాదం ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం జబర్దస్త్ డా.శాంతికుమార్, రైజింగ్ రాజు మిమిక్రీ నవ్వులు పూయించి అందరిచేత చప్పట్లు కొట్టించారు. అనంతపురం శ్రీ నృత్య కళానిలయం గురు ఎస్ఎంటి సంధ్యమూర్తి టీం వారి రాయలసీమ ఫోక్ డ్యాన్స్ విశేషంగా అలరించింది.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీవో ఏబివిఎస్బి.శ్రీనివాస్, గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, డిఎల్డిఓ విజయలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, డిఆర్డీఏ పిడి శైలజ, డ్వామా పిడి సలీమ్ భాష, జిల్లా వ్యవసాయ అధికారి రవి, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా హార్టికల్చర్ అధికారి ఉమాదేవి, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, డిఎస్డిఓ మంజుల, ఆర్కియాలజీ ఎడి స్వామినాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, పుణ్యవతి, ఉషారాణి, రమాదేవి, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్ ఆయా శాఖల జిల్లా, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మోటార్ సైకిళ్ల చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

## రూ.7 లక్షల విలువ గల 7 ద్విచక్ర వాహనాలు స్వాధీనం - సీసీటీవీ ఆధారంగా నిందితుల పట్టివేత

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 15)**

కర్నూలు పట్టణంలో మోటార్ సైకిళ్ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు రూ.7 లక్షల విలువ గల 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ నెల 14వ తేదీన వెల్దుర్తి మండలం కలుగొట్ల గ్రామానికి చెందిన కార్తీక్ అనే వ్యక్తి తనకు చెందిన ఏపీ 39 సి 9530 నెంబర్ గల సుజుకి యాక్సెస్ 125 మోటార్ సైకిల్‌ను కర్నూలు మార్కెట్ యార్డ్ వద్ద పార్క్ చేసి పనులు ముగించుకొని తిరిగి వచ్చేలోగా బండి కనిపించకపోవడంతో దొంగతనం జరిగిందని కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.



అదేవిధంగా కర్నూలు వెంకట రమణ కాలనీకి చెందిన మరో కార్తిక్ అనే వ్యక్తి స్థానిక ట్రెండ్స్ మాచా షాప్ వద్ద తన ఏపీ 40 జె జెడ్ 5879 నెంబర్ గల రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిల్‌ను పార్క్ చేయగా దానిని కూడా గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసినట్లు మరో కేసు నమోదు అయింది.

ఈ కేసులను పోలీసులు సీరియస్‌గా తీసుకొని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సి.ఐ విక్రమ్ సింహ ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ శరత్ కుమార్ రెడ్డి, సిబ్బంది మురళీధర్, సుబ్బారాయుడు, గోవిందలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించి కర్నూలు బాపూజీనగర్‌కు చెందిన మల్లెపోగు చెన్నయ్య మరియు అతని బంధువైన ఒక మైనర్ బాలుడు ఈ చోరీలకు పాల్పడినట్లు గుర్తించారు.

పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని విచారించగా, వారి ఇంటి వద్ద దాచిన 6 సుజుకి యాక్సెస్ మరియు హోండా ఆక్టివా వాహనాలతో పాటు ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌ను స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాహనాలు ఇవి:**

ఏపీ 39 సి 9530 సుజుకి యాక్సెస్
ఏపీ 21 బిఎఫ్ 4534 హోండా యాక్టివా
ఏపీ 40 ఏహెచ్ 7451 సుజుకి యాక్సెస్
ఏపీ 40 జె జెడ్ 5879 రాయల్ ఎన్ఫీల్డ్ బుల్లెట్
ఏపీ 39 ఎస్పీ 7661 హోండా యాక్టివా
ఏపీ 39 ఎం ఈ 6814 సుజుకి యాక్సెస్
ఏపీ39 ఆర్ యు5470 హోండా యాక్టివా

మొత్తం సుమారు రూ.7 లక్షల విలువ గల 7 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర ఎఫ్ ఎల్ ఎన్ ఏ తుది పరీక్ష విజయవంతంగా నిర్వహణ



**నంద్యాల, బ్యూరోమార్చి 15 (రిపబ్లిక్ న్యూస్):**

నంద్యాల జిల్లాలో అక్షరాంధ్ర – ఎఫ్ ఎల్ ఎన్ ఏ"ప్రాథమిక చదువు సంఖ్యా నైపుణ్యాల అంచనా పరీక్ష" (ఎఫ్ ఎల్ ఎన్ ఏ)తుది పరీక్ష ఆదివారం విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 1,00,686 మంది అభ్యసకులను లక్ష్యంగా నిర్ణయించగా, 1,01,081 మంది అభ్యసకులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 1,024 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్షకు 1,00,993 మంది అభ్యసకులు హాజరుకాగా, 88 మంది గైర్హాజరైనట్లు కలెక్టర్ వెల్లడించారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల స్థాయి అధికారులు, విద్యాశాఖ సిబ్బంది సమన్వయంతో సమర్థవంతమైన ఏర్పాట్లు చేయడంతో పరీక్ష ప్రశాంతంగా, విజయవంతంగా పూర్తయిందని కలెక్టర్ తెలిపారు. పరీక్ష నిర్వహణలో సహకరించిన సంబంధిత శాఖల అధికారులకు, సిబ్బందికి ఆమె అభినందనలు తెలిపారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**నంద్యాల, బ్యూరోమార్చి 15 (రిపబ్లిక్ న్యూస్):**

రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ముస్లిం సోదరులతో కలిసి ఆమె ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల జిల్లాలో ఎప్పటి నుంచో మత సామరస్యం వెల్లివిరుస్తోందని పేర్కొన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలకు చెందిన ప్రజలు తమ తమ పండుగలను పరస్పర సహకారంతో, సోదరభావంతో కలిసి జరుపుకోవడం నంద్యాల జిల్లా ప్రత్యేకత అని ఆమె తెలిపారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆమె అభిప్రాయపడ్డారు. రంజాన్ మాసం యొక్క ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ముస్లిం సోదరులు ఈ పవిత్ర మాసంలో పాటించే



ఉపవాస దీక్షలు, ఆత్మనిగ్రహం, క్రమశిక్షణ మరియు సేవా భావం సమాజానికి గొప్ప స్ఫూర్తినిస్తాయని ఆమె కొనియాడారు. ఈ పవిత్ర మాసం మనుషుల్లో పరస్పర ప్రేమ, దయ, దాతృత్వ భావాలను పెంపొందించే సమయం అని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. మత సామరస్యం, సోదరభావం మరింత బలపడేలా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తోందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు మరియు ఇతర అతిథులకు కలెక్టర్ రాజకుమారి హృదయపూర్వక



ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో, ఐక్యంగా కలిసి ముందుకు సాగితేనే జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె ఆకాంక్షించారు.



# అనంత సాహిత్య తరుణం .. అరుణ కిరణం

## " ఏనుగు పాదం" కథల పుస్తకం ఆవిష్కరించిన డాక్టర్ శాంతి నారాయణ

## ప్రగతిశీల సాహిత్యం అవసరం - ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి





**అనంతపురం సాహిత్యం, మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):**
రచయిత సామాజిక బాధ్యతతో మెలిగి, సమాజాన్ని జాగృత పరచాలని, పురోగామి దిశలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ఉందని ప్రముఖ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగించారు. విమలా శాంతి సాహిత్య సాంస్కృతిక సేవా సమితి, జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు అనంతపురంలోని స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించిన " ఏనుగు పాదం" కథల పుస్తకం ఆవిష్కరణ చేశారు. అనంతరం " ప్రణయ హంపీ" నవలా రచయిత మారుతి పౌరోహితం, శివే దేవమ్మ స్మారక నవలా పురస్కార కార్యక్రమానికి ప్రముఖ కవి విమర్శకుడు తూముచెర్ల రాజారాం అధ్యక్షత వహించారు. ప్రముఖ సాహితీ విమర్శకుడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

**సమాజాన్ని చైతన్యం చేసే సాహిత్యం వచ్చింది**

ఈ సందర్భంగా రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారుతెలుగు సాహిత్యంలో అనేక నవలలు కథలు వెలుగులోకి వచ్చాయని, చాలా వరకు సాహిత్యం సమాజాన్ని జాగృత పరిచిందని, రాయలసీమ విమర్శకు పుట్టినిల్లుని రాయలసీమ నుండి వ్యాపార సాహిత్యం రాలేదని, సమాజాన్ని చైతన్యం చేసే సాహిత్యం వచ్చిందని ప్రసంగించారు. డాక్టర్ శాంతి నారాయణ చేతులమీదుగా రచయిత మేఘనాథ్ రెడ్డి రచించిన " ఏనుగు పాదం " కథల సంపుటి ఆవిష్కరించారు. ప్రముఖ కథా నవలా రచయిత డాక్టర్ శాంతి నారాయణ ప్రసంగిస్తూ, రాయలసీమ నుండి విస్తృతంగా సాహిత్య రంగంలో రాణిస్తున్న మేఘనాథ్ రెడ్డి, మారుతి పౌరోహితం రచనల నిండా అట్టడుగు జీవితాలు, మానవ సంబంధాలు, మానవీయ కోణాలను ఆవిష్కరిస్తూ రచనలు చేస్తున్నారని ముందు ముందు గొప్ప రచనలు చేయాలని కోరారు.

**శ్రమజీవుల దోపిడీ ఈ కావ్యంలో కనిపిస్తుంది**

కర్నూలు జిల్లాకు చెందిన ప్రముఖ రచయిత మారుతి పౌరోహితం రాసిన " ప్రణయ హంపీ" నవలకు శివే గారి దేవమ్మ స్మారక నవల పురస్కారాన్ని వి .మేఘనాథ్ రెడ్డి డాక్టర్ శాంతి నారాయణ ,ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ప్రణయ హంపీ నవలను సమీక్ష చేసిన కెంగార మోహన్ ప్రసంగిస్తూ సున్నితమైన మానవ సంబంధాలను సృజించిన రచయిత మారుతి పౌరోహితం ఈ నవలలో నిగూఢమైన ప్రేమ కనిపిస్తుంది శ్రమజీవుల దోపిడీ ఈ కావ్యంలో కనిపిస్తుందన్నారు. ఏనుగు పాదం కథల సంపుటిని సమీక్షించిన జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి సురేష్ ప్రసంగిస్తూ ఏనుగు పాదం కథలలో వస్తు విస్తృతి కనిపిస్తుంది వాక్యం ఆకట్టుకుంటుంది భాషా పలుకుబడులు మనల్ని ఆకర్షిస్తాయి శ్రీ పాత్ర ఉదాత్తంగా కనిపిస్తుందని కొనియాడారు.

**మేఘనాథ్ రెడ్డి సాహిత్యంలో శిల్పం జానపద గీతం**

ప్రముఖ కథా నవలా రచయిత వి మేఘనాథ్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో సాహిత్య వాతావరణం ఎందరికో స్ఫూర్తివంతంగా నిలుస్తుందని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు అనంతపురం కేంద్రంగా నిర్వహిస్తానని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రముఖ కవి విమర్శకుడు తూముచెర్ల రాజారాం ప్రసంగిస్తూ, మేఘనాథ్ రెడ్డి సాహిత్యంలో శిల్పం జానపద గీతం లో కనిపిస్తుందన్నారు. చిత్రావతి కథల రచయిత ఆకుపచ్చ వెంకటేశులు ఆహ్వానం పలకగా, మధుర శ్రీ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో తరిమెల అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ రాధేయ, డాక్టర్ నానీల నాగేంద్ర, గోసల నారాయణస్వామి, ఎ .ఓబులపతి, చంద్రశేఖర శాస్త్రి, బి ఈశ్వర్ రెడ్డి, గంగి రెడ్డి గారి అశ్వర్థ రెడ్డి, నర్సిరెడ్డి, డాక్టర్ జూటూరు షరీఫ్ , రియాజుద్దీన్,సౌరపు గోవిందరాజులు, చెట్ల ఈరన్న ,డాక్టర్ అంకె శ్రీనివాస్, డాక్టర్ అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి, డాక్టర్ ఎం ప్రగతి, ఎస్ఎం భాష, మిద్దె మురళి కృష్ణ, చొప్ప వీరభద్రప్ప, డాక్టర్ సి వెంకటరామిరెడ్డి, పూజారి ఈరన్న, డాక్టర్ తస్నీరు నాగేంద్ర, డాక్టర్ అంకె మదన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషిస్తే సహించేది లేదు, - పొలం రెడ్డి.



**ఓబులవారిపల్లి మార్చి 15 రిపబ్లిక్ న్యూస్.**
కులం పేరుతో దూషిస్తే ఎవరినైనా ఎంతటి వారినైనా సహించేది లేదని ఆదివారం విలేకరుల సమావేశంలో రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున మరియు మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగం సంజీవ్ హెచ్చరించారు,

ఎస్సీ ఎస్టీ కులాలకు చెందిన వ్యక్తులను కులం పేరుతో దూషించకూడదని చట్టం ఉన్నప్పటికీ కొందరు అగ్రకుల మూర్ఖులు, అగ్రకుల అహంకారులు నీతి నిజాయితీ మంచి మానవత్వం మరిచి కులం పేరుతో దూషిస్తున్నారని ఇలాంటి చెడు పురుగులు సమాజానికి చెడ్డ పేరని కులం పేరుతో దూషించిన ఆ నీచుడిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని రాష్ట్ర అంబేద్కర్ సేవా సమితి ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ కోశాధికారి ముత్యాల గాజుల శీను ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,

అనంతరం పొలం రెడ్డి మల్లికార్జున మరియు లింగం సంజీవ్ మాట్లాడుతూ ప్రెస్ మీట్ కవరేజ్ చేసే స్వేచ్ఛ జర్నలిస్టులకు ఉండదా? అది వారికి రాజ్యాంగం సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కల్పించిన హక్కు కాదా? జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే చేష్టలు మూర్ఖులు చేసే పనిని వారు ఆరోపించారు జర్నలిస్టుల స్వేచ్ఛను హరించే చర్యను ఎవరు చేసినా ఆమహనీయుని రాజ్యాంగాన్ని కాలరాసినట్లేనని ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని మాల మహానాడు, కమ్యూనిటీ ఎల్లప్పుడూ ఇలాంటి మూర్ఖులను చర్యలను అడ్డుకుంటామని అడ్డుకున్న తీరుతామని వారు హెచ్చరించారు, వార్త కవరేజీ విషయములో కుల దూషణకు గురైన వ్యక్తి ఒక ఉత్తమ జర్నలిస్ట్ అని రాష్ట్ర సేవ రత్న అవార్డు గ్రహీత అని లాంటి జర్నలిస్టు పి. శ్రీ హరి ని అవమానించడం హేయమని ఆయనకు అండగా ఉంటామని, ఈ విషయమై కులం పేరుతో దూషించిన వ్యక్తిపై ఎస్సీ కమిషనర్, హోమ్ మినిస్టర్ కు ఫిర్యాదు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, కనుక సంబంధిత అధికారులు పోలీసులు చర్యలు తీసుకొని తక్షణమే అతన్ని అదుపులోకి తీసుకొని విచారించి కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యా సంఘం కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశం






**కర్నూలు ప్రతినిధి**
**మార్చి 15, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యా సంఘం కర్నూలు జిల్లా కార్యవర్గ సమావేశం, ప్రధానోపాధ్యాయ సంఘ కేంద్రకార్యాలయము నందు జిల్లా అధ్యక్షులు వై.నారాయణ అధ్యక్షతన ఈరోజు ఉదయం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఓంకార్ యాదవ్ , జిల్లా గౌరవ అధ్యక్షులు పి.చంద్రశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీఐ.జ.హుస్సేన్ , రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీఎం.రమేష్ శ్రీపి.శ్రీనివాస యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగినది.ఈ సమావేశం నందు ఈ క్రింది అంశాలపై చర్చించి తీర్మానించడం జరిగినది.1. ఏకీకృత సర్వీసులో భాగంగా గతంలో విడుదలైనటువంటి G.O.MS నెంబర్ 73 ని వెంటనే అమలు చేయాలి.2. నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన Cluster CompleI Grade II ప్రధానోపాధ్యాయ పోస్టును ఉన్నతీకరించి Grade I ప్రధానోపాధ్యాయులుగా నియమించాలి మరియు వారి పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల పర్యవేక్షణ పటిష్టంగా జరిగి ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు నెరవేరాలంటే ఆ జశ్రీబర్వతీ పరిధిలోని పాఠశాలలకు Cluster ప్రధానోపాధ్యాయునికే ఐణూ బాధ్యతలు కూడా ఇవ్వాలి.3. సమాన హోదా కలిగిన ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులను MEO`1, MEO`2 అని కాకుండా మండల విద్యాశాఖ అధికారి (సర్వీసెస్) గాను, మండల విద్యాశాఖ అధికారి (అకడమిక్) గాను పేరు మార్చాలి.4. ఉమ్మడి సీనియార్టీ ఆధారంగా ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారి 1,2 పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.5. ఏకీకృత సర్వీసు రూల్స్ ను అమలు చేసి ఉప విద్యాధికారి, డైట్ కాలేజీలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలి.6. ప్రస్తుత బదిలీలలో ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు జీరో సర్వీసును పరిగణలోకి తీసుకొని బదిలీలు చేయాలి 7. ఎక్కువమంది ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు జూన్ 30 తేదీన పదవి విరమణ చేయుచున్నందున బదిలీలలో కట్ ఆఫ్ డేట్ ను జూన్ 30వ తేదీని పరిగణలోకి తీసుకొని బదిలీలు నిర్వహించి పాఠశాలలో ఖాళీలు లేకుండా, విద్యార్థులకు బోధన కుంటుపడకుండా చేయాలి. 8. కర్నూలు జిల్లా ఐజజుదీ సెక్రెటరీ పోస్టుకు ధరకాస్తు చేసిన ప్రధానోపాధ్యాయులలో సీనియర్ ప్రధానోపాధ్యాయునిచే ఐజజుదీ సెక్రటరీ పోస్టును వెంటనే భర్తీ చేయాలి .9. మార్చి 2026 పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అయ్యే ఖర్చులను మరియు రెమ్యూనరేషన్ నిధులను పరీక్షలు పూర్తయిన వెంటనే చెల్లించాలి.పై డిమాండ్లను సంఘం కార్యవర్గ సభ్యులు చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరారు

# ఓబులవారిపల్లి ప్రభుత్వ కార్యాలయాల్లో చోరీ.








**ఓబులవారిపల్లి మార్చి 15 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లి లోని మండల అభివృద్ధి కార్యాలయం మరియు మండల తహసిల్దార్ కార్యాలయం లలో శనివారం రాత్రి దొంగతనం జరిగినది. ఆదివారం ఉదయం ఎంపీడీవో కార్యాలయానికి కార్యాలయ అటెండర్ రావడంతో దోపిడీ జరిగినట్లు తెలుసుకొని తాసిల్దార్ కార్యాలయ అధికారులకు ఎంపీడీవో కార్యాలయం అధికారులకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అధికారులకు విషయం తెలియడంతో తహసిల్దార్ యామిని, డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రెడ్డి, అలాగే మండల అభివృద్ధి కార్యాలయ ఎంపీడీవో ఏం వి యన్ రాజేంద్ర, డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి తదితరులు హుటాహుటిన కార్యాలయానికి చేరుకోవడం జరిగినది, ఎంపీడీవో కార్యాలయం మెయిన్ డోర్ తాళం, మరియు లోపలి కార్యాలయాల తాళాలు సైతం యంత్రాలతో కట్ చేసి దొంగతనం చేసినట్లు తెలిసింది, ఈ విషయమై ఎంపీడీవో ఎం వి ఎన్ రాజేంద్ర ను సంప్రదించగా ఆయన దొంగతనం జరిగిన మాట వాస్తవం దొంగ యంత్రాలతో అన్ని తాళాలు కట్ చేసి సమావేశ సభా భవనంలోని పెద్ద ఎల్ఈడి టీవీ మరియు సిలిండర్ స్టవ్ దొంగిలించినట్లు తెలియజేశారు అనంతరం మండల తాసిల్దార్ యామినీరెడ్డిని సంప్రదించక ఆమె ఎంపీడీవో కార్యాలయంలో చోరీ జరిగిందని తహసిల్దార్ కార్యాలయంలో ఎలాంటి చోరీ జరగలేదని కానీ దొంగ మెయిన్ డోర్ తాళం యంత్రముతో కట్ చేసి లోనికి రావడంతో సీసీ కెమెరాలు ఉండడం వల్ల ఇక్కడ ఎలాంటి చోరీ చేయలేదు దొంగ మొహానికి గుడ్డ కట్టుకుని ఉన్నాడన్నారు, మండల పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగినదని పోలీసు అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించాలని క్లూస్ టీమ్స్ రావడం జరిగిందని దొంగను పట్టుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు సిసి ఫుటేజీ పోలీస్ అధికారులకు ఇవ్వడం జరిగిందని వాళ్ళు సిసి ఫుటేజ్ ను పరిశీలిస్తున్నారని కేసు నమోదు చేసుకొని దొంగను పట్టుకోవడానికి పోలీసు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఆమె అన్నారు, మండల తాసిల్దారు మరియు ఎంపీడీవో కార్యాలయాలకు రక్షణగా ప్రహరీ గోడ లేకపోవడం, దొంగతనం జరగడానికి అవకాశం కలిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు సంబంధిత కార్యాలయాల్లో ప్రజలకు సంబంధించిన అత్యంత విలువైన రెవెన్యూ రికార్డులు అలాగే ఎంపీడీవో కార్యాలయంలో కోట్ల రూపాయల పనులకు సంబంధించిన రికార్డులు ఉన్న కార్యాలయంలో సిసి ఫుటేజ్ లేకపోవడం ఈ దొంగతనానికి తావిచ్చిందని ఆరోపణలు షికారులు చేస్తున్నాయి రెవెన్యూ కార్యాలయంలో లోపల బయట సీసీ ఫుటేజ్ ఉండడం వల్ల ఆ కార్యాలయంలో దొంగ ఎలాంటి వస్తువులు దొంగిలించక పోవడం విశేషం,

# ‘తెలుగు డ్రగ్స్ పార్టీ‘గా టీడీపీ.. -దూలం నాగేశ్వరరావు

**- పుట్టా మహేష్ ఏలూరు ఎంపీ కావడం మా దౌర్భాగ్యం.. మామిళ్లపల్లి జయప్రకాశ్ -- అన్నపూర్ణ లాంటి ఎపీని మత్తు పదార్థాలకు నిలయంగా మార్చారని రాచమల్లు విమర్శలు..**

**ఏపీ బ్యూరో, మార్చి 15 - (రిపబ్లిక్ న్యూస్) -**
టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ కు ఆ పార్టీ అధిష్టానం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. మొయినాబాద్ డ్రగ్స్ వ్యవహారం పై వివరణ ఇవ్వాలని, ఇందుకు ఐదు రోజులే గడువు ఇస్తున్నట్లు నోటీసుల్లో ఆదేశించింది. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. అలాగే డ్రగ్స్ వ్యవహారంపై సమగ్ర నివేదిక ఇచ్చే వరకూ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**అసలు జరిగిందిదే..**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో నిర్వహించిన డ్రగ్స్ పార్టీలో టీడీపీ ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ పాల్గొన్నారు. ఈగల్ టీమ్ జరిపిన దాడుల్లో పైలెట్ రోహిత్ రెడ్డి, పుట్టా మహేశ్ తో పాటు మొత్తం 10 మంది దొరికిపోయారు. యూరిన్ టెస్టుల్లో చేసిన పరీక్షల్లో రోహిత్ రెడ్డి పాజిటివ్ రాగా పుట్టా మహేశ్‌కు నెగిటివ్ వచ్చింది. దీంతో రక్త నమూనాలు తీసుకొని చేయగా పాజిటివ్ వచ్చింది. దీంతో పుట్టా మహేశ్ యాదవ్‌పై తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సీరియస్ అయింది. నోటీసులు జారీ వివరణ ఇవ్వాలని ఆదేశించింది. వ్యక్తులు, నేతలు చేస్తున్న తప్పులకు, వ్యక్తిగత వ్యవహారాలకు పార్టీ నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని టీడీపీ అధిష్టాన పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఒక రకంగా పార్టీకి తలనొప్పులు తెచ్చి పెడుతుంటే మరొక్క తలనొప్పి తెచ్చి పెట్టింది. పుట్ట మహేష్ యాదవ్ వంటి నేతలు మరో రకంగా చంద్రబాబును ఇరకాటంలో పడేస్తున్నారని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమిని ఇటు వైసీపీ మరోవైపు కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన నేతలు ఏకీపారేశారు. ఒకవైపు గొప్ప మాటలు చేబుతూ కూటమి నేతలు చేసేవి ఇలాంటి ఛెండాలమైన పనులంటూ ఎద్దేవా చేశారు. ఇప్పటికే ఒకవైపు టీటీడీ బీఆర్ నాయుడు గొడవతో టీడీపీని వైసీపీ కార్నర్ చేస్తుంది. ఇక జనసేనకు అరవ శ్రీధర్ యవ్వారం తలనొప్పిగా మారిన విషయం తెలిసిందే. ఇవన్నీ మరవక ముందే తాజాగా ఏలూరు ఎంపీ వ్యవహారం కూడా డ్రగ్స్ కేసులో అడ్డంగా దొరికిపోవడంతో ఏపీ సీఎం చంద్రబాబు సైతం దీనిపై చాలా సీరియస్ అయ్యారు.



**రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫైర్..**

చంద్రబాబు నాయుడు అన్నపూర్ణ లాంటి ఏపీని మత్తు పదార్థాలకు నిలయంగా మార్చారని మాజీ శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఆదివారం ప్రొద్దుటూరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ శాసన సభ్యులు ఎంపీ లు, వారి కుమారులు డ్రగ్స్ కేసుల్లో పట్టుబడుతుంటే ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు.

**‘తెలుగు డ్రగ్స్ పార్టీ‘గా తెలుగుదేశం పార్టీ..**

డ్రగ్స్ పార్టీ ఘటనలో పట్టుబడిన ఏలూరు టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు, కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. టీడీపీ ఇప్పుడు రాజకీయ పార్టీగా కాకుండా ‘తెలుగు డ్రగ్స్ పార్టీ‘గా మారిపోయిందని అన్నారు. డ్రగ్స్ కారణంగా యువత నాశనమవుతున్నారని, తాను గెలిస్తే డ్రగ్స్ లేని ఏలూరు పార్లమెంట్‌గా తీర్చిదిద్దుతానని, ఎన్నికల సమయంలో చెప్పిన వ్యక్తి, గెల్చిన తర్వాత ఇప్పుడు డ్రగ్స్ పార్టీలో పట్టుబడటం అత్యంత సిగ్గుచేటని జిల్లాకు చెందిన పలువురు పార్టీ నాయకులతో కలిసి ఏలూరులో మీడియాతో మాట్లాడిన పార్టీ జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు ఆక్షేపించారు.

**పుట్టా మహేష్ ఏలూరు ఎంపీ కావడం మా దౌర్భాగ్యం.. మామిళ్లపల్లి జయప్రకాశ్**

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ కేసులో పట్టుబడటం రాష్ట్రానికి, ముఖ్యంగా ఏలూరు పార్లమెంట్ ప్రజలకు తీవ్ర అవమానకరమని ఏలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ మామిళ్లపల్లి జయప్రకాశ్ అన్నారు. ఈ కేసులో ఎంపీని తప్పించేందుకు కూటమి ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నాలు చేసినప్పటికీ అక్కడ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూడా ఉండటంతో అది సాధ్యం కాలేదన్నారు. గంజాయిని పూర్తిగా నియంత్రించామని సీఎం చంద్రబాబు, హోం మంత్రి తరచూ ప్రకటనలు చేస్తున్నారని కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. సాక్షాత్తూ ఒక ఎంపీ డ్రగ్స్ కేసులో పట్టుబడటం ఇదే తొలిసారి. అలాంటి వ్యక్తి ఏలూరు ఎంపీగా ఉండటం ప్రజల దురదృష్టం. పుట్టా మహేష్ ఎంపీగా ఎన్నికైన తర్వాత ఏలూరులో డ్రగ్స్, గంజాయి విచ్చలవిడిగా లభ్యమవుతున్నాయి. మద్యం ఏరులై పారుతోంది. డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌ను వెంటనే సస్పెండ్ చేసి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏలూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ మామిళ్లపల్లి జయప్రకాశ్ డిమాండ్ చేశారు..

# నంద్యాల లో రాయలసీమ ఐ.ఎం.ఎ. శాఖల నాయకులకు ప్రాంతీయ కార్యశాల

**. ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు.**

**. ఐ.ఎం.ఎ. సామాజిక బాధ్యత లో భాగంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలి: డాక్టర్ బాల రాజు.**



**నంద్యాల మార్చి 15 (రిపబ్లిక్ న్యూస్) :**
ఐ.ఎం.ఎ. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ నిర్వహణలో ఆదివారం స్థానిక మధుమణి సమావేశ భవనంలో రాష్ట్ర ఐ.ఎం.ఎ. మూడవ జోన్ లోని రాయలసీమ,నెల్లూరు జిల్లాలలో ఉన్న పట్టణ,నగర శాఖల నాయకులకు ప్రాంతీయ కార్యశాల నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యశాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల రాజు మాట్లాడుతూ . సామాజిక బాధ్యత లో భాగంగా ఐ.ఎం.ఎ. శాఖలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఐఎంఏ శాఖల ద్వారా వైద్యులకు నిరంతర వైద్య విద్యా కార్యక్రమాలలో భాగంగా వైద్య రంగంలో వస్తున్న ఆధునిక విధానాలు, మార్పులపై వైజ్ఞానిక సదస్సులు రాష్ట్రవ్యాప్తంగా నిరంతరం నిర్వహిస్తున్నామన్నారు.

కార్యాశాలలో అధ్యక్ష కార్యదర్శుల బాధ్యతలపై ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల మద్దయ్య, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాయి ప్రసాద్, ఐఎంఏ శాఖల పరిపాలన, నిర్వహణ విధానం, ఐఎంఏ వైద్యుల రాష్ట్ర సంక్షేమ పథకాలపై ఐఎంఏ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పోలవరపు ఫణిధర్,ఐఎంఏ జాతీయ, రాష్ట్ర వైజ్ఞానిక విభాగాలపై, ప్రచురణ లపై ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, ఐఎంఏ ఆవిర్భావ చరిత్ర, ఐఎంఏ కేంద్ర, రాష్ట్ర శాఖల నిర్మాణంపై, వివిధ అనుబంధ విభాగాల గురించి, జాతీయ, రాష్ట్ర కార్యవర్గ ఏర్పాటు విధానాలపై ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నాయకత్వ లక్షణాలపై, నాయకులకు అవసరమైన భావ ప్రకటన,ఉపన్యాస నైపుణ్యాలపై ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, ప్రసంగించారు.

ఐఎంఏ రాష్ట్ర నాయకులను, వక్తలను నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, కార్యశాల కన్వీనర్ డాక్టర్ విజయభాస్కర రెడ్డి శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్,ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు త్యాగరాజ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాయలసీమ, నెల్లూరు జిల్లాల నుండి వివిధ ఐఎంఏ పట్టణ శాఖలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# ఉగాది బ్రహ్మోత్సవాలకు సుమారు 1800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

**ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు**

**కమాండ్ కంట్రోల్ ద్వారా పరిస్థితిని పర్యవేక్షించాలి -భక్తులకు అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహించాలి**

**భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలి -జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్**



**నంద్యాల క్రైం, మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో శ్రీశైల క్షేత్రం నందు నేటి (సోమవారం) నుండి ఉగాది బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా బందోబస్తు నిమిత్తం వచ్చిన సెక్టర్ అధికారులతో( సబ్ ఇన్స్పెక్టర్ స్థాయి నుండి డీఎస్పీ స్థాయి వరకు) ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి బందోబస్తులో చేయవలసిన విధులపై నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బందోబస్తుకు వచ్చిన సిబ్బందిని ఎనిమిది సెక్టార్లుగా విభజించడం జరిగిందని, ప్రతి సెక్టార్ కు ఒక ఉన్నతాధికారిని నియమించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. శ్రీశైలం నందు ట్రాఫిక్ సమస్యను అధిగమించుటకు మొబైల్ వాహనాలను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం 24/7 శ్రీశైలం క్షేత్రం చుట్టూ తిరుగుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు వాహనాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్ పాయింట్లను ఏర్పాటు చేయడంతో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగింది. వివిధ రాష్ట్రాల నుంచి శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులు వారి వాహనాలను ఇతరులకు ఇబ్బంది కలిగేలా రోడ్డుపైన పార్కింగ్ చెయ్యరాదు. పోలీసుల సూచనల మేరకు రింగురోడ్డు వెనకాల గల, ఆర్టీసీ బస్టాండ్ వెనక పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసుకోవాలి. కంట్రోల్ రూమ్ ద్వారా భక్తుల రద్దీని, వాహనాల రద్దీని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ క్రమబద్ధీకరించేలా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనాలు చేసుకునేలా విధులు



నిర్వహించాలని అధికారులకు మార్గ నిర్దేశం చేయడం జరిగింది. క్యూలైన్ కంపార్ట్మెంట్లోని భక్తులు సంయమనం పాటిస్తూ పోలీసు వారి సూచనలను అనుసరించి సురక్షితంగా దైవదర్శనం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్, బందోబస్తుకు వచ్చిన అధికారులు పాల్గొన్నారు.

# భారతీయ శక్తిని సత్తా చాటిన స్త్రీమూర్తులు

**ముగ్గురు మహిళామణులు సమాజంలో విజయం సాధించారు-రిటైర్డ్ జడ్జి శివప్రసాద్**

**మౌనిక, లలిత ,పబ్బతి చిన్మయిశ్రీయకు ఘన సత్కారం**





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 15( రిపబ్లిక్ న్యూస్):**
ప్రభుత్వ కార్యాలయాలకు చట్టంపై గౌరవంతోనే వస్తారని, అధికారుల వద్దకు ఆ వ్యక్తి ఎంత కష్టంతో వచ్చాడు అన్న విషయాన్ని తెలుసుకొని తన ధర్మాన్ని నిలబడేందుకు కృషి చేయాలని రిటైర్డ్ జడ్జి శివప్రసాద్ సూచించారు. లక్ష్యసాధనలో తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందని, ఆదర్శంగా నిలిచి ఉత్తమమైన సేవలు అందించిన రోజున ఆ తల్లిదండ్రులకు గౌరవం లభిస్తుందని చెప్పారు. ఇటీవల గ్రూపు వన్, యూపీఎస్సీలో విజయం సాధించిన మౌనిక, లలిత లతోపాటు జాతీయ స్థాయిలో ఫెన్సింగ్ క్రీడలో రాణించి పథకాన్ని సాధించిన చిన్మయి శ్రేయలకు నంద్యాల పట్టణంలోని జయంత ఫంక్షన్ హాల్ లో ఆదివారం సన్మాన సభ నిర్వహించారు. సీనియర్ న్యాయవాది వి. రామచంద్రరావు, గోళ్ళ జయకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి సహనం ఎంత అవసరమని, ఎదుటి వారి కష్టం తెలుసుకొని అక్కడి పరిణామాన్ని సరిదిద్దడానికి ఉద్యోగం ఇచ్చారన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఉద్యోగం వచ్చిందని, నిజాయితీగా ఉన్నామంటూ పెడసరిగా వ్యవహరించరాదని, కార్యాలయానికి చిరునవ్వుతో వెళ్లి వచ్చిన వారి కష్టాన్ని తెలుసుగలగాలని హితవు పలికారు. భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమని, దేశవన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటు చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ప్రపంచంలో అత్యంత పొడవైన, లోతైన నదులు ఏంటని అడిగితే నైలునది, అమెజాన్ నది అని చెబుతుంటారని, కనీసం ఆ నదుల్లో స్నానం చేశామని చెప్పలేని పరిస్థితి అని తెలిపారు. కానీ భారతదేశంలోని పవిత్ర గంగా నదిలో మునక ఎంత పవిత్రమైందని చెప్పారు. కోట్లాదిమంది దేశంలోని గంగా నదిలో స్నానమాచరిస్తున్నారని, ఆ గొప్పదనం భారత దేశానికి చెందుతుందని తెలియజేశారు. మంచినీరు తాగినప్పుడు సుఖంగా ఉంటుందని, ఆ నీటిలో రుచి ఉంటుందని చెప్పారు. కుంభమేళా తర్వాత ఆరు లక్షల మందికి పైగా ఇతర దేశాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారని తెలిపారు. సక్సెస్ అంటే ఏమిటో స్వామి వివేకానంద సేవలు, ఇన్ఫోసిస్ సంస్థ సేవలను ఉదాహరించారు. ప్రపంచానికి తెలియకుండానే సక్సెస్ అంటే ఏమిటో ప్రపంచానికి చూపించిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని ప్రశంసించారు. భారతదేశంలో భూమాతను ఎంతో గౌరవిస్తామని, అమ్మ.. నీ మీద కాలు మోపుతున్నాము తల్లి.. చేయరాని తప్పులు చేస్తున్నాము.. నీవు లేకపోతే నాకు మనుగడే లేదు తల్లి.. నన్ను క్షమించు అంటూ భూమాతకు మొక్కుతామని, ఈ సంస్కృతి ప్రపంచంలోనే కేవలం ఒక్క భారతదేశంలోనే ఉందని తెలియజేశారు. వృత్తిని నిర్వహిస్తున్నామనే భావన ప్రతిక్షణం లో గుర్తుకు రావాలని, ధర్మంపై జాగ్రత్తగా ఉంటూ ధర్మాన్ని నిలబెట్టడం కోసమే జీవించాలన్నారు. 2047వ సంవత్సరానికి ప్రపంచంలోనే భారతదేశం అన్ని రంగాల్లో అత్యున్నత స్థానంలో ఉండాలని, ఆదర్శంగా ఉన్న భారతదేశంలో చూసి వికసిత్ అని వాడుకులకి రావాలని, ఈ స్థానానికి భారతదేశ చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. భారతదేశాన్ని అత్యున్నతమైన సమాజంగా తీర్చిదిద్దడానికి ఈనాడు మహిళలు కంకణం కట్టుకోవాలని, భారతదేశ గౌరవాన్ని కాపాడేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన మౌనిక, లలిత, చిన్నారి పబ్బతి చిన్మయి శ్రేయ మాట్లాడుతూ తమ విజయానికి తమ తల్లిదండ్రులు ముందుండి ప్రోత్సహించారని, వారి సహకారంతోనే ఈ విజయాన్ని సాధించగలిగామని తెలిపారు. అనంతరం గ్రూప్ వన్, యూపీఎస్సీ లతోపాటు ఫెన్సింగ్ క్రీడలో విజయాన్ని సాధించి జిల్లాకు వన్నెతెచ్చిన చిన్మయి శ్రేయలకు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# కర్నూలు ఉగాది కవితల పోటీల్లో నంద్యాల కవులకు పురస్కారాలు



**నంద్యాల మార్చి 15 రిపబ్లిక్ న్యూస్**
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలులోని మంజుల కళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కర్నూలు జిల్లా స్థాయి కవితల పోటీల్లో నంద్యాల జిల్లాకు చెందిన కవులు ప్రతిభ చాటి పురస్కారాలు అందుకున్నారు.ఈ పోటీల్లో నంద్యాలకు చెందిన కొప్పుల ప్రసాద్, నరేంద్ర తృతీయ బహుమతులు సాధించగా.. డాక్టర్ కిరణ్ కుమార్, రత్నలక్ష్మి, మరియు డాక్టర్ డి.సి. రామలింగారెడ్డి ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.విశ్రాంత అటవీ శాఖ అధికారి వై. రాజేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ హరికిషన్ సమన్వయకర్తగా వ్యవహరించారు.నంద్యాల కవులు కర్నూలు జిల్లా స్థాయిలో రాణించడం పట్ల స్థానిక సాహితీ మిత్రులు, కవి పండితులు మరియు వివిధ సాహితీ సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి అభినందనలు తెలియజేశారు.

# జాతీయస్థాయి చిత్రలేఖన పోటిల్లో విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల మార్చి 15( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాల లోని కోటేష్ ఆర్ట్ అకాడమీ విద్యార్థులు జాతీయస్థాయి చిత్రలేఖన పోటిల్లో అత్యంత ప్రతిభని చూపి అనేక పతకాలు సాధించినారని అకాడమీ నిర్వహకులు ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ లోని డ్రీమ్స్ ఆర్ట్ అకాడమీ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంస్కృతి శాఖ ఆధ్వర్యంలో 13 వ జాతీయ స్థాయిలో యూత్, మరియు చిల్డ్రన్స్ చిత్రలేఖన పోటీలు, ప్రదర్శన ఫిబ్రవరి 28 న తుమ్మలపల్లి కళా క్షేత్రం లో ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు రెండు వేల మంది పైగా విద్యార్థులు వేసిన చిత్రాలు వచ్చాయి. మా ఆర్ట్ అకాడమీ నుండి 30 మంది విద్యార్థులు వేసిన చిత్రాలను పంపినాము. అందులో 17 మంది విద్యార్థులు మెడల్స్ సాధించారు.15 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ సాధించగా, ఇద్దరు సిల్వర్ మెడల్స్ సాధించారు. డ్రీమ్స్ ఆర్ట్ నిర్వాహకులు పి. రమేష్ విద్యార్థుల ప్రతిభని అభినందనలు తెలుపుతూ మెడల్స్, సర్టిఫికెట్స్ కొరియర్ ద్వారా పంపించారు. ఆదివారం స్థానిక ఆర్ట్ అకాడమిలో అభినందన సభను ఏర్పాటు చేసి విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశాము. ఇన్ని పతకాలు మా విద్యార్థులకు రావడం చాలా సంతోషం గా వుంది. మా విద్యార్థులకు హృదయ పూర్వక అభినందనలు తెలుపుచున్నాను.ఈ కార్యక్రమం నిర్వహించిన పి. రమేష్ గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు. బంగారు పతకాలు సాధించిన వారిలో ప్రత్యూష, తేజశ్రీ, కాత్యాయిని , క్షీరజా రెడ్డి, రాగవైష్ణవి, లక్ష్య సాయి, లాస్యశ్రీ, బాదుల్ల సాయి, శ్రేష్ట, నీతూకృష్ణ శ్రీ,సాయి హవీష్, వేదగ్న, జోషిక రెడ్డి, కోమల్ కార్తికేయ, షణ్ముకి వాసవి, సిల్వర్ మెడల్స్ పునీత్, సాత్విక్ వున్నారు

# సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**అర్జీలు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు**

**సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల, బ్యూరోమార్చి, 15 రిపబ్లిక్ న్యూస్**
(సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్లో ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్సైట్లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

# ఏఎస్ఐ యువరాజ్ మృతి



**నంద్యాల క్రైం, మార్చి 15, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ యువరాజ్ బ్రెయిన్ స్ట్రోక్తో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.
యువరాజ్ 1987లో కానిస్టేబుల్గా పోలీస్ శాఖలో చేరారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆదోని, శిరివెళ్ల, కొత్తపల్లి, బనగానపల్లి, కొలిమిగుండ్ల, నంద్యాల టౌన్, ఆళ్లగడ్డ రూరల్ తదితర పోలీస్ స్టేషన్లలో సేవలందించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాల మేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి అంత్యక్రియలకు హాజరై పోలీసు అధికార లాంఛనాలతో నిర్వహించారు. ప్రభుత్వం తరపున అంత్యక్రియల ఖర్చులకు, ఫ్లాగ్ ఫండ్, విడో ఫండ్ రూపంలో లక్ష రూపాయలను యువరాజ్ భార్యకు అందజేశారు. పోలీసు శాఖ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వానికి సంబంధించిన అన్ని ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సీఐ యుగంధర్, ఆర్ఎస్ఐ శ్రీనివాసులు, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు సామీ నాయక్, సభ్యులు లక్ష్మన్న, కిరణ్, పరమేష్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com